



# భూ భారతితో ప్రతీ భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

**భూ భారతి రైతులకు శ్రీరామ రక్ష**
**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:
భూ భారతి చట్టంతో ప్రతీ భూ సమస్యకు శాశ్వత పరిస్కారం లభిస్తుందని,


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 29, ఏప్రిల్ 2025 16 పేజీలు


# కర్రెగుట్టలపై.. యుద్ధమే




చర్ల , ఏప్రిల్ 28, (ప్రభాతవార్త)
ఓ వైపు పహల్గా ఉగ్రవాదులకు ఊతం ఇచ్చిన దాయాది దేశం పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మరోవైపు దేశ ప్రజలు ( మావోయిస్టు)లపై దండకారణ్యంలో మరో యుద్ధ వాతావరణాన్ని సృష్టించింది.. గడిచిన వారంరోజులుగా దండకారణ్యంలోని

**మావోయిస్టుల అంతం ఇక తప్పదా..**

- కర్రెగుట్టలపైకి చేరకుకున్న భద్రతా బలగాలు
- కర్రెగుట్టలపై ల్యాండ్ అయిన హెలికాప్టర్
- మావోయిస్టులను చుట్టుముట్టిన భద్రతా బలగాలు
- 200 మంది మావోయిస్టులు ఉండే అవకాశం..?
- శాంతి చర్చలపై ఊసేత్తన మావోయిస్టు ప్రభావిత ప్రభుత్వాలు
- కేంద్ర ప్రభుత్వం కనుసన్నల్లోనే ఆపరేషన్
- మౌనం వహిస్తున్న మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలు
- శాంతి చర్చలు జరపాలని వేడుకోలు
- మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ్ పేరిట మరో లేఖ విడుదల



# ఆగని.. అక్రమ రవాణా

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం బ్రిడ్జి ప్రారంభం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు నిత్యం ఏదో ఒక అక్రమ రవాణాలకు, అక్రమ వసూళ్ళకు, అవినీతి ఆరోపణలకు నిలయంగా మారింది. మూడు ర్రాషాలకు తెలంగాణ సరిహద్దు ప్రాంతం అయిన భద్రాచలం గంజాయి, ఇసుక, గోవుల తరలింపుకు, అక్రమ కలప రవాణాకు కేంద్ర బిందువుగా మారింది. యావత్ భారతదేశం నలుమూలలకు భద్రాచలం మీదుగా గంజాయి సరఫరా జరుగుతుందంటే అతిశయోక్తి కాదు. ఇంతటి అక్రమ వ్యాపారాలకు కేంద్ర బిందువుగా ఉన్న భద్రాచలం చెక్‌పోస్టుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ర్రాషాన్ని మత్తు రహిత ర్రాషంగా మారుస్తానని, గంజాయిని సమూలంగా నిర్మూలిస్తానని, గంజాయి వ్యాపారులను ఉక్కుపాదంతో తొక్కేస్తానని ప్రకటించారు.

16 లో..

- ఎస్పీ నిబంధనలు గాలికి వదిలేసిన భద్రాద్రి చెక్‌పోస్టు
- ఎత్తులకు పైఎత్తుల్లో స్మగ్లర్లే హీరోలా ..?
- పోలీసు వైఫల్యాలకు ఇంటి దొంగలే కారణమా ?
- స్మగ్లర్లకు స్వర్గద్వారం ... గోదావరి పరివాహక ప్రాంతం
- కాసులు కురిపిస్తున్న చెక్‌పోస్టు
- నామమాత్రపు నిఘా నేత్రాలు




ఎన్ని అవరోధాలు సృష్టించినా..

# సభ సక్సెస్

**తిరుగుబాటుకు నిదర్శనమే ఎల్కతుర్తి సభ**

**కాబోయే సీఎం కేసీఆర్**

**విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు...**

ఖమ్మం బ్యూరో,ప్రభాత వార్త;
బిఆర్ఎస్ సభకు అధికార కాంగ్రెస్ ఎన్ని ఆటంకాలు సృష్టించిన ఉమ్మడి జిల్లా నుంచి వేలాది మంది తరలి వెళ్లి సభను సక్సస్ చేశారని బిఆర్ఎస్ పార్టీ నేతలు అన్నారు.ఆదివారం హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన




# కర్రెగుట్టలపై యుద్ధమే

**(మొదటి పేజీ తరువాయి..)**

కర్రెగట్టల్లో ఏం జరుగుతుందని దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయంగా మారింది. మావోయిస్టులు ఆయుధాలు వీడి స్వచ్ఛందంగా లొంగిపోవాలని లేదంటే వారి అంతం తప్పదని 2026 మార్చి కల్లా మావోయిజంలేని భారత్ ను చూస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పలు దఫాలుగా ప్రకటించారు. ఆయన ప్రకటనపై విబిన్న స్వరాలు వినిపించినా నేడు దండకారణ్యంలోని కర్రిగుట్టల్లో జరుగుతున్న దాడులను చూస్తుంటే శత్రుదేశంపై భద్రతా బలగాలు పోరాడుతున్నాయా అన్న సందేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నారు.. గడిచిన వారంరోజులు కరిగుట్టల్లో మకాం వేసిన మావోల అంతమే అంతిమ నిర్ణయంగా విస్తృత కూంబింగ్ జరుగుతుంది..

కరిగుట్టల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు మావోయిస్టు మోస్టు వాండెట్ నేత పిఎల్ జిఏ మొదటి బెటాలియన్ కమాండర్ హిడ్మాతో పాటు మావోయిస్టు సభ్యులు అందరూ ఆ ప్రాంతంలో తలదాచు కున్నారని నిఘా వర్గాల సమాచారం మేరకు సాయుధ బలగాలు డిఆర్జీ ఎస్టీఎఫ్ సిఆర్పీఎఫ్ కోబ్రా బిఎస్ ఎఫ్ బలగాలు 10 వేల మందిని మోహరించింది కేంద్ర ప్రభుత్వం.. ఎత్తైన గుట్టలు కాకులు దూరని కారడవిలో సెర్చ్ ఆపరేషన్ భద్రతా బలగాలకు పెద్ద సవాల్ గా మారింది..గడిచిన వారంరోజుల వ్యవధిలో భద్రతా బలగాలు సాదించిన విజయం పెద్దగా లేదని చెప్పవచ్చును.44 డిగ్రీల ఉష్ణోగ్రత సెర్చ్ ఆపరేషన్ కొనసాగించలేని పరిస్థితి జవాన్ల అనారోగ్య పరిస్థితి ఇటువంటి తరుణంలో బలగాలను వెనక్కి రప్పించేందుకు చత్తీస్‌గఢ్ ప్రభుత్వం సిద్దం అయ్యింది...కేంద్ర ప్రభుత్వం తో ఆదిశగా చర్చలు జరిపినట్లు తెలిసింది.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు కేంద్ర హోంశాఖ అంగీకరించలేదు.అవసరమైతే అదునపు బలగాలను ఉపయోగించుకోవాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్దం చెసుకోవాలని ఆదిశగా అడుగులు వేసింది.. కరిగట్టలకు సమీపంలో తెలంగాణా చత్తీస్‌గఢ్ ప్రాంతాలలో పెద్దఎత్తున పారామిలిటరీ అదనపు బలగాలను రంగంలోకి దింపింది..దీంతో గ్రామాల్లో ఎక్కడ చూసినా భద్రతా బలగాలే కనిపిస్తున్నారు.అసలు కరిగుట్టలగలో ఏం జరుగుతుంది అన్న ఆందోళన సామాన్య ప్రజానికంలో సైతం ఉత్పన్నం అవుతున్న ప్రశ్న..

### కర్రెగుట్టలపై లాండ్ అయిన హెలికాప్టర్

ఆపరేషన్ కర్రిగుట్టలు చేపట్టి నేటికి వారంరోజుల తర్వాత గట్టలపై హెలికాప్టర్ లాండ్ అయ్యింది. గడిచిన వారంరోజుల వ్యవధిలో భద్రతా బలగాలు గుట్టలపై చేరుకోవడాని పలు రకాల ఇబ్బందులను ఎదుర్కొన్నారు.భద్రతా బలగాలు అక్కడికి చేరుకున్నాక ఏరియాని తమ ఆధీనంలోకి తీసుకొని హెలికాప్టర్ లాండ్ అవ్వడానికి మార్గాన్ని సులభం చేసారు..దీంతో కర్రిగుట్టలను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు అయ్యింది.. కర్రిగుట్టల్లో ని ప్రధాన గుహలు ఒక్కొక్కడినీ తమ ఆధీనంలోకి తీసుకున్న భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి..

### మావోయిస్టులను చుట్టుముట్టిన బలగాలు

కరిగుట్టల్లో మావోయిస్టులు మకాం వేసిన గుహలను భద్రతా బలగాలు చేదిందినట్లు ఉహగానాలు వినిపిస్తున్నాయి.. ఇప్పటికే వారు ఉన్న గుహలను డ్రోన్ల సహాయంతో గుట్టు రాబట్టిన బలగాలు ఆదిశగా అడులుగు వేస్తున్నట్లు తెలుస్తుంది. సుమారు 100 నుండి రెండు వందల వరకు మావోయిస్టులు ఉన్న స్థావరాలను ఇప్పటికే గుర్తించి బలగాలు అక్కడకు చేరుకొనే పక్రియ కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. నేడో రేపో ఆపరేషన్ కరిగుట్టలు ఓ కొలిక్కి వచ్చే అవకాశం కనిపిస్తుంది...

### కగార్ పై రాష్ట్ర ప్రభుత్వాల మౌనం..

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కాగార్ పై మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలు మౌనం వహిస్తున్నాయి. శాంతి చర్చలకు మీము సిద్ధం అని మావోయిస్టు కేంద్ర రాష్ట్ర కమిటీ సభ్యులు పలు ధపాలుగా విజ్ఞప్తి చేసినా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు మౌనం వహిస్తున్నాయి.ఆపరేషన్ కగార్ కేంద్ర ప్రభుత్వం కనుసన్నల్లో జరగడంతో ఏం మాట్లడలేని పరిస్థితి రాష్ట్రాల ప్రతిపాదనను కేంద్రం ఏం పట్టించుకోకుండా మావోల అంతమే లక్షంగా ముందుకు సాగడంతో ఆయా ప్రభుత్వాలు ఏంచేయలేని నిస్సాయత స్థితిలో ఉన్నట్లు కనిపిస్తుంది.

మరోవైపు మానవ హక్కుల సంఘాలు ఆయా ప్రభుత్వాలను సంప్రదిస్తున్నా ఎటువంటి ప్రయోజనం చేకూడం లేదు..అపరేషన్ కరిగట్టలు ఒకటి రెండు రోజుల్లో కొలిక్కి వచ్చే అవకాశం ఉండటంతోపాటు కేంద్ర బలగాలు మావోలను చుట్టుముట్టడంతో మరో దఫా చర్చల అంశం ప్రస్థావనకు వచ్చింది.మావోయిస్టు కేంద్ర కమిటి అధికార ప్రతినిది అభయ్ పేరిట సోమవారం పత్రికలకు లేక విడుదల కావడం సంచలనం కలిగించింది

### శాంతి చర్చలకు ముందుకు రండి..

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాం

### గడువుతో కాల్పుల విరమణ ప్రకటించి, షరతులు లేని శాంతి చర్చలు జరపండి

### మావోయిస్టు కేంద్ర కమిటి అధికార ప్రతినిధి అభయ్

గత జనవరి 2024 నుంచి కేంద్ర, రాష్ట్ర పోలీసులు, పారామిలటరీ, కమాండో బలగాలు ఆపరేషన్ ఖికాగర్ఖి పేరుతో వందలాది మంది మావోయిస్టులను, అమాయక గిరిజనులలను హతమార్చినప్పటికీ ఇది ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ హత్యలను ఖండిస్తూ దేశంలోనూ, ప్రపంచంలోనూ వందలాది ప్రజాస్వామిక, విప్లవ ప్రజాసంఘాలు, పార్టీలు, సామాజిక సంస్థలు, కార్యకర్తలు, అభ్యుదయ, ప్రజాస్వామిక, విప్లవ మేధావులు నిరసనలు తెలుపుతున్నారు. ఆపరేషన్ ఖికింగర్ఖి తక్షణమే నిలిపివేయాలని, కాల్పుల విరమణ ప్రకటించాలని,మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట పత్రికలను విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వం మావోయిస్టులు కలిసి చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం కనుగొనాలన్నది వారి డిమాండ్. శాంతి చర్చలకు సంబంధించి మార్చి 28న కేంద్ర కమిటీ తరపున నేను ఒక ప్రకటన విడుదల చేశాను. ప్రభుత్వంతో శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని ఇందులో చెప్పాను. శాంతి చర్చల కోసం ఇప్పటివరకు మొత్తం మూడు పత్రికా ప్రకటనలు జారీ చేయబడ్డాయి, ఇందులో నేను విడుదల చేసిన పత్రికా ప్రకటన మరియు దండకారణ్య నార్త్‌వెస్ట్ సబ్‌జోనల్ బ్యూరో తరపున కామ్రేడ్ రూపేష్ విడుదల చేసిన రెండు పత్రికా ప్రకటనలు ఉన్నాయి. దీని కింద, మా సహచరులు మా శిలిబితి దళాల సాయుధ చర్యలను ఆపాలని ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి జార్ఖండ్ రాష్ట్రంలోని బొకారో మారణకాండలో మన కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ వివేక్ తదితరుల హత్యకు పాల్పడ్డారని, మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలని, లేకుంటే వారికి కూడా అదే గతి తప్పదని హెచ్చరిస్తున్నారు. భారత రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన జీవించే హక్కును వారే తుంగలో తొక్కుతున్నారు. మనది రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలమని, అయితే అదే రాజ్యాంగాన్ని విస్మరిస్తున్నారని ఆమె అన్నారు. తుపాకుల ద్వారానే సమస్యకు పరిష్కారం ఉంటుందని ఆమె ముక్తకంఠంతో చెబుతోంది. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతంలోని కరేంగుట్ట ప్రాంతాన్ని అడ్డుకుని తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రల నుంచి 10 వేల మంది పోలీసులు, పారామిలటరీ, కమాండో బలగాలను మోహరించి 3 రోజులపాటు భారీ ఆపరేషన్ నిర్వహించి.. మన ముగ్గురు సహచరులను చంపడమే కాకుండా పార్టీ నాయకత్వాన్ని కూడా చంపే ప్రయత్నం చేస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వంతోనూ, మా పార్టీతోనూ బేషరతు చర్చలు జరిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇలాంటి నేపథ్యంలో విప్లవకారులు, గిరిజనుల ఊచకోత ఇలాగే కొనసాగితే శాంతి చర్చల ప్రక్రియకు అర్థం ఉండదు. శాంతి చర్చలకు అనుకూల వాతావరణం కల్పించేందుకు, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కాల్పుల విరమణ ప్రకటించాలని, ఈ మారణకాండలను ఆపాలని మా పార్టీ కేంద్ర కమిటీ మరోసారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తోంది. శాంతి చర్చల కోసం మా న్యాయమైన డిమాండ్‌కు మద్దతు ఇవ్వాలని, సమస్యను పరిష్కరించాలని, శాంతి చర్చలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించేలా కృషి చేయాలని దేశంలోని ప్రజాస్వామ్య ప్రేమికులు, జర్నలిస్టులు, శాంతి కార్యకర్తలు, అణగారిన వర్గాలు, అణగారిన వర్గాలు, అణగారిన జాతీయులందరికీ మా కేంద్ర కమిటీ విజ్ఞప్తి చేస్తుందని మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట విడుదైన లేఖలో పేర్కోని ఉంది.



# భూ భారతితో ప్రతీ భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

**(మొదటి పేజీ తరువాయి..)**

రైతులకు ఈ చట్టం శ్రీరామ రక్ష అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. భూభారతి చట్టం 2025పై అశ్వారావుపేటలో నిర్వహించిన అవగాహన సదస్సుకు పొంగులేటి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ గతంలో నాలుగు గోడల మధ్య స్వార్థపూరితంగా తయారు చేసిన ధరణి చట్టానికి మూడేళ్ళు గడచినా నియమ నిబంధనలు రూపొందించలేదని విమర్శించారు. తొలివిడత ప్రయోగాత్మకంగా అమలు చేసి దరఖాస్తులు సేకరిస్తున్నామని జూన్ 2 నాటికి వీలైనన్ని సమస్యలు పరిష్కరించి అర్హులకు పట్టాలు అదజేస్తామన్నారు. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లిని పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసినట్లు వివరించారు. భూ యజమానులకు న్యాయం జరిగేలా తహశీల్దార్ మొదలుకొని సిసిఎల్ఎ వరూ ఐదెంచెల వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. తప్పుచేసే అధికారులపై చర్యలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. గతంలో రైతుబంధు కోసం గులాబీ రంగు కార్యకర్తలకు భూమి లేకపోయినా పట్టాదార్ పాస్‌పుస్తకాలు ఇచ్చారని, సక్రమం కాని అటువంటి అక్రమాలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు మరిన్ని సేవలు అందేలా రెవెన్యూ వ్యవస్థని పనిచేస్తుందని ఏ పార్టీ కార్యకర్త అనే పక్షపాతం లేకుండా ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు చట్టం ఒక చుట్టంలా ఉపయోగపేడలా పనిచేస్తుందని మంత్రి పొంగులేటి అన్నారు. ఆ నాటి ధరణితో రైతులకు ఏర్పడిన కష్టాలకు ఈ నాటి భూ భారతితో రైతులకు సుఖాలు చేకూరుతాయని అన్నారు. అనంతరం స్థానికంగా నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇంటిని ప్రారంభించారు. అదే విధంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ చేపట్టిన భవన నిర్మాణ సముదాయాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్, అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, ఆర్‌డిఓ మధు, హౌసింగ్ పిడి శంకర్, మున్సిపల్ కమీషనర్ సుజాత, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని అవరోధాలు సృష్టించినా సభ సక్సస్

**(మొదటి పేజీ తరువాయి..)**

బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ తో రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు వెన్నులో వణుకు పుట్టిచ్చిందని,ఇది కాంగ్రెస్ పాలనపై తిరుగుబాటుకు నిదర్శనమని పేర్కొన్నారు.సోమవారం ఖమ్మంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆపార్టీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మదన్ లాల్,కొండబాల కోటేశ్వరరావు,మాజీ డీసీసీబీ చైర్మన్ కూరకుల నాగభూషణం, మాజీ జడ్పీటిసి చైర్మన్ లింగాల కమల రాజ్ లు మాట్లాడారు.ప్రభుత్వ విధానాలపై తీవ్రంగా దుయ్యబట్టారు.బిఆర్ఎస్ సభకు వెళ్లకుండా ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలను,రవాణా శాఖ అధికారులు ను బెదిరించారని...ఇనప్పటికి ఉమ్మడి జిల్లా నుంచి అనుకున్న లక్ష్యాన్ని మించి సభకు స్వచ్ఛందంగా కదిలి వచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనకు విసుగు చెందిన ప్రజానీకం కేసీఆర్ సభతో సాగనంపే పనిలో ఉన్నారని స్పష్టం చేశారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ గెలుస్తుందని,సీఎం గా మళ్ళీ కేసీఆర్ అవుతారని హితవుపలికారు.సభ విజయవంతానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నియోజకవర్గ ఇంచార్జ్ లు,స్థానిక నాయకులు,కార్యకర్తలు రేయింబవళ్లు శ్రమించి విజయవంతం చేశారని తెలిపారు.వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ పార్టీ అవకాశవాద రాజకీయాలను రాష్ట్రంలోనిప్రజలు నమ్మరని తెలిపారు. బిజెపి అవలంబిస్తున్న మతోన్మాద రాజకీయాలు తెలంగాణలో చెల్లుబాటు కావని స్పష్టం చేశారు.

### గులాబీ నేతల్లో జోష్...

బిఆర్ఎస్ పార్టీ ఆదివారం వరంగల్ లోని ఎల్కాతుర్తి లో నిర్వహించిన బహిరంగ సభ విజయవంతం కావడంతో ఉమ్మడి జిల్లాలోని ఆపార్టీ నేతల్లో ఉత్తేజాన్ని నింపింది.ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 10 నియోజకవర్గాల ఇంచార్జ్ లు గత 15 రోజులుగా చేసిన శ్రమ ఫలించింది. ఖమ్మంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నియోజకవర్గం అంతా కలియ తిరుగుతూ కార్యకర్తలను సభకు సమాయత్తం చేశారు.వైరా నియోజకవర్గ ఇంచార్జ్ మదన్ లాల్,మధిర నియోజకవర్గం ఇంచార్జ్ కమల రాజు,పాలేరు నియోజకవర్గం కందాల ఉపేందర్ రెడ్డి లు తమకు ఇచ్చిన టార్గెట్ ను సమయస్ఫూర్తితో పూర్తి చేశారు.సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నియోజకవర్వంలోనే ఉండి, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ స్థానికంగా సమావేశాలు నిర్వహించి జనాన్ని సమీకరించారు.అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు ఇంచార్జ్ గా వ్యవహరించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నిత్యం నియోజకవర్గ ఇంచార్జ్ లను సమన్వయం చేసుకుంటూ,ఎక్కడికక్కడ సన్నాహక సమావేశాలు నిర్వహించి 5 నియోజకవర్గ లనుంచి భారీగా జన సమీకరణ చేశారు.ప్రధానంగా కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే వనామా వెంకటేశ్వరరావు, అశ్వారావుపేట లో మాజీ మెచ్చా నాగేశ్వరరావు,ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ హరిప్రియ నాయక్,పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ రేగా కాంతారావు లు వద్దిరాజ్ సూచనలు పాటిస్తూ,తమ నియోజకవర్గాల్లో ని బిఆర్ఎస్ శ్రేణులను సభకు పెద్ద ఎత్తున తరలించారు. దింతో బిఆర్ఎస్ సభ విజయంతం కావడంతో ఆపార్టీ క్యాడర్ లో నూతనోత్తేజాన్ని నింపినట్లైంది.2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 10 అసెంబ్లీ స్థానాల్లో ఘోరా పరాజయాన్ని చవిచూసింది.అలాగే భద్రాచలం నుంచి బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన ఏకైక ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీని వీడారు.అటుతర్వాత జరిగిన లోక్ సభ ఎన్నికల్లో రెండు స్థానాల్లో ఓటమి పాలవ్వడంతో నిరాశ,నిస్పృహల్లో ఉన్న బిఆర్ఎస్ శ్రేణులకు కేసీఆర్ సభతో కొత్త జవసత్వాలు నింపుకున్నాయి.గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమి అనంతరం ఆపార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్న స్థితిలో ఎల్కాతుర్తి సభ బిఆర్ఎస్ శ్రేణుల్లో ధైర్యాన్ని నింపింది.

# జర భద్రం బ్రదర్...!

**-ఈతకా...జాగ్రత్త సుమా**

**-మృత్యుకుహరాలుగా నీటి ప్రాంతాలు**

**-ఈతకు వెళ్తే ప్రాణాలు హరీ**

**-సెలవు రోజుల్లో దుష్పరిణామాలు**

**-పిల్లల పట్ల జాగ్రత్తలు తప్పనిసరి**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :

పిల్లల సంవత్సర చదువులు ముగుస్తున్నాయి.వేసవి సెలవులు వస్తున్నాయి. సరదా సంబరాలకు సమయం. ప్రధానంగా పిల్లలు ఈత సాహసం చేస్తుంటారు. ఇదో పెద్ద ఆనందంగా భావిస్తుంటారు. ఈ సమయంలోనే ప్రమాదాలు పొంచి ఉంటాయి. నీటి ప్రాంతాలు మృత్యుకుహరాలుగా మారుతుంటాయి. పిల్లల కదలికలపై తల్లిదండ్రుల గమనికలు పెరగాలి. వారిని కంటికి రెప్పలా కాపాడాలి. వేసవికాలంలో సంభవించే ఈత సరదాలు... అనర్థం అని చాటే ప్రభాతవార్త ప్రత్యేక కథనం ఇది ...

రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని ఏళ్లుగా ఈతకు వెళ్లి పిల్లలు, యువకులు మృత్యువాత పడిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అనేక సంఘటనల్లో అనేక మంది విద్యార్థులు, యువకులు మృతి చెందిన విషయం విధితమే... ఈ పరిస్థితులు ఉమ్మడి జిల్లాలో సైతం ఉంది. ఈత అంటే అందరికి సరదా, వాగులో, చెరువుల్లో నీళ్లలను చూస్తే వాటిలో దిగి ఈత కొట్టాలనే కోరిక ఉంటుంది. అది పిల్లలు, పెద్దలైనా... అయితే ఇక్కడ అసలు సమస్య మొదలౌతుంది. స ం దా గా ఉంటుందని నీటి లోతు ప్రదేశంలో ఈతకు దిగడంతో ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితులు చూస్తున్నాం. విద్యార్థులకు పాఠశాల సెలవులు ఇచ్చిన నేపథ్యంలో, యువకులు స్నేహితులతో టూర్కు వెళ్ళినప్పుడు చెరువులు, జలపాతాలు వాగుల్లో స్నానాలు చేయడానికి ఇష్టపడతారు. ఈ సమయంలోనే ప్రమాదాలు పొంచి ఉంటుంది. ఈత రాకుండా జలాశయాల్లో దిగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. పలువురి ఈత సరదా కుంటుబాల్లో విషాదం నింపకూండ ఉండాలంటే జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం వుంది.

**-జలాశయాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు**

ఈత వస్తే జలపాతాల వద్ద వాగులలో చెరువులు, కుంటలు, బావుల్లోకి దిగకూడదు. లోతు ఎంత ఉంది. ఎక్కడైన గుంతలు ఉన్నయో లేదో తెలుకొని దిగడం మంచిది..నీటిలో సాహసాలు, పోటీలు పెట్టుకోవద్దు, బాగా ఈత వచ్చిన వారితో పోటీ పడవద్దు, ఈత వచ్చిన వారు లోతుకు వెళ్ళారు అని ఈత రాని వారు లోతుకి వెళ్ళితే ప్రమాదమే.....గుంపులుగా చెరువుల్లో దూకడం ప్రమాదం, బండలు, బురద ఉంటే దెబ్బలు తాకడంతో పాటు అందులో ఇరుక్కుపోయో ప్రమాదం ఉంది.వాగులో లోతైన జలపాతాలలో సుడిగుండాలు ఉంటాయి, అటువైపు వెళ్లకపోవడమే మంచిదిఈత వచ్చినా ఎక్కువ సేపు నీటిలో ఉండకూడదు. శ్వాస పీల్చడం కష్టంగా ఉంటే వెంటనే బయటకు రావాలితల్లిదండ్రులకు తెలియకుండా పిల్లలు పిక్నిక్ లకు నీళ్ల ఉన్న ప్రదేశాలకు వెళ్లకుండా చూసుకోవాలిగ్రామాల సమీపంలో ఉన్న చెరువులు. ప్రాజెక్టులు, కాలువలు, బావులు, నీటిగుంతలు, కిన్నెరసాని వాగు ,జలపాతాలు వద్దకు వెళ్లి విద్యార్థులు, యువకులు ఈత సరదా కోసం వెళ్లి సాహసాలు చేస్తుంటారు. కొంత మంది ఈత రాకపోవడంతో... నీటిలోకి దిగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. నీటిలో ఆడుకోవడం అంటే అందరూ సరదా పడుతుంటారు. చిన్నారులైతే చెప్పాలిసిన అవసరం లేదు. అయితే లోతు తెలియక నీటిలో మునిగి చాలా మంది మృత్యువాత పడుతుండటం ఆ కుటుంబాల్లో విషాదం నింపుతుంది. పిల్లలు ఒకరిని చూసి మరొకరు నీటిలో దిగుతారు. జలకాలాట లో మునిగి తేలుతూ ఆదమరిస్తే ప్రమాదాలకు గురై కన్నవారికి దుఃఖాన్ని మిగుల్చుతున్నారు. ఈత రాని పిల్లలు, పెద్దలు నీటి వనరుల వైపు వెళ్లకుండా తల్లదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్దవాళ్లు అయితే ఒకసారి వారి కుటుంబాలను గుర్తు తెచ్చుకోవాలి. పిల్లలను తల్లిదండ్రులు ప్రతి క్షణం కనిపెడుతుండాలి. అవసరమైతే ప్రస్తుతం సెలవుల సమయం కాబట్టి తల్లిదండ్రులే వారిని వారికి నచ్చిన ప్రదేశాలకు తీసుకు వెళ్తూ జాగ్రత్తగా పాటిస్తూ వారి ఆధ్వర్యంలో ఎంజాయ్ చేసేలా తల్లిదండ్రులు చూపాలి. ఇలా చేయకపోవడంతో ప్రమాదాలు జరిగి ప్రాణానష్టం వాటిల్లే అవకాశం ఉంది.

# రాజీవ్‌యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా జరగాలి

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



ఎవరి ఒత్తిడికి లోను కాకుండా ఎటువంటి పక్షపాతానికి తావు ఇవ్వకుండా రాజీవ్ యువ వికాసం పథకానికి నిష్పక్షపాతంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులను గుర్తించి కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకొని అర్హులైన వారి జాబితా తయారు చేసే ప్రక్రియలో పాల్గొనాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ స్పెషల్ ఆఫీసర్లకు సూచించారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఐటిడిఏ స్పెషల్ ఆఫీసర్లతో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన కమిటీలో తీసుకోవలసిన కార్యాచరణ పై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 మండలాలు, నాలుగు మున్సిపాలిటీలలో జరిగే రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన కమిటీలో గిరిజన నిరుద్యోగ యువతీ యువకుల దరఖాస్తులను మండల్ లెవెల్ స్క్రీనింగ్ కమిటీతో గిరిజన నిరుద్యోగ యువతీ యువకుల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన దరఖాస్తుదారుల జాబితా తయారు చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ పథకానికి 21,792 మంది గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు నడుస్తున్నందున గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో మైనర్ రిపేర్లు కానీ, మేజర్ రిపేర్లు కానీ ఏమైనా ఉంటే మీ పరిధిలోని పాఠశాలలను సందర్శించి వాటికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని, ముఖ్యంగా మంచినీరు, టాయిలెట్స్, బాత్రూమ్స్, విద్యుత్ సౌకర్యం, బాలికల పాఠశాలలకు ప్రహరీ గోడ, అన్ని రకాల మౌలిక వసతులు కల్పించే విధంగా తప్పనిసరిగా ప్రతి పాఠశాలను సందర్శించి మే 31 నాటికి ప్రతిపాదనలు తనకు సమర్పించాలని, పాఠశాలల పర్యవేక్షణ మరియు మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, పాఠశాలల పర్యవేక్షణ విషయంలో నిర్లక్ష్యం వహించే స్పెషల్ ఆఫీసర్లకు శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఎస్.డి.సి.రవీంద్రనాథ్, ఆర్.సి.ఓ గురుకులం నాగార్జున రావు మరియు ఐటీడీఏ స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి సంస్థలతో పోటీ పడండి

ఎడ్యుకేషన్ కేయు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:

"జాతీయ స్థాయి సంస్థలతో పోటి పడండి, ఫార్మసీ విభాగ గత వైభవాన్ని కొనసాగించండి" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల, తెలంగాణా రాష్ట్రం లో ప్రభుత్వ యూనివర్సిటీ ల క్యాటగిరి లో, హైదరాబాద్ మీడియా హౌస్ అద్వర్యం లో, హెచ్ఎంటీవీ వారు శనివారం అందచేసిన టెక్నికల్ ఎడ్యుకేటార్ అవార్డు - 2025 అవార్డు అందుకున్న సందర్భంగా కమిటీ హాల్ లో సోమవారం ఫార్మసీ ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. ప్రసాద్ అద్వర్యం లో కళాశాల బోధనా సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసిన నేపథ్యం లో కళాశాల బోధనా సిబ్బంది ని ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అబినందించారు. అకాడమిక్స్ పై దృష్టి పెట్టాలని అన్నారు, ఒకసారి కె హబ్ వినియోగం లోనికి రాగానే పరిశోధనల పై దృష్టి పెట్టాలని, మెరుగైన ర్యాంక్ కొరకు కృషి చేయాలనీ, విశ్రాంత, ప్రస్తుత అధ్యాపకులను అబినందించారు. ఈ కార్యక్రమం లో డీన్ ఆచార్య గాదె సమ్మయ్య, ఆచార్య వై.నరసింహ రెడ్డి, ఆచార్య కృష్ణ వేణి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ షయెదా తో పాటు ఇతర బోధన సిబ్బంది పాల్గొనారు. పలువురు బోధన,బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హెచ్ఎంటివి అవార్డు అందుకున్నందుకు అబినందనలు తెలిపారు.




## నేరాలు-దారుణాలు

# ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి

నేలకొండపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్తః



అమ్మగూడెం గ్రామంకు చెందిన త్రివేణి (34) అనే మహిళ వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన విషయం సోమవారం వెలుగులోకి వచ్చింది. సదరు మహిళ ఆదివారం సాయంత్రం వ్యవసాయ బావిలో మంచినీళ్ళు తీసుకు వచ్చేందుకు వెళ్ళి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్లు తెల్సింది. మృతురాలి మృతదేహంను పోసుమార్టం నిమిత్తం పోలీసులు నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.

# వ్యక్తికి జరిమానా...

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:

యాక్సిడెంట్ కేసులో వ్యక్తికి జరిమానా విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె. సాయిశ్రీ సోమవారం తీర్పు చెప్పారు. చుంచుపల్లి మండలం ఆల్వా తండా కు చెందిన తేజావత్ కావ్య తన భర్త విజయ్, తండ్రి బాలు హౌసింగ్ బోర్డు లో ఆటో కొరకు వేచి ఉండగా కొత్తగూడెం వైపు నుండి జూలూరుపాడు వెళ్ళుటకు ప్యాసింజర్ ఆటో టిఎస్ జీరో ఫోర్ యు ఏ 1984 ఎక్కి బృందావనం దగ్గరకు వెళ్లేసరికి ఆటో ముందు ప్రయాణంలో మూడు కార్లు ఒకరి ముందు ఒకరు బ్రేక్ వేసుకొని ఢీకొనడం జరిగినది. తన భర్త ప్రయాణిస్తున్న ఆటో డ్రైవరు చుంచుపల్లికి చెందిన భూక్య రమేష్, అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ వెనుకవైపున ఉన్న టీఎస్ జీరో ఫోర్ ఈ జెడ్ 2348 గల కారణం ఢీకొనగా అట్టి ఆటోపల్టి కొట్టినదని,తన భర్త విజయ్ కు తీవ్ర గాయాలు, ఇతరులకు చింతలపూడి రత్నమ్మ, చింతలపూడి నాగేశ్వరరావు, మూడు భావ్ సింగ్ గాయాలైనవని తెలిసినది.. తన భర్తను 108 ఆటోలో గవర్నమెంట్ ప్రభుత్వ ఆసుపత్రికి కొత్తగూడెం తీసుకెళ్లగా ప్రధమ చికిత్స అనంతరము ఖమ్మం తీసుకెళ్లి చుండగా హౌసింగ్ బోర్డు వరకు వెళ్లేసరికి చనిపోయాడని అప్పటి కొత్తగూడెం వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.జితేందర్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కోర్టులో ఆటో డ్రైవర్ భూక్య రమేష్ పై ఛార్జ్ షీట్ దాఖలు చేశాడు. కోర్టులో 8 మంది సాక్షులను విచారించిన అనంతరము భూకా రమేష్ పై నేరం రుజువు కాగా, అతనికి పదివేల 500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను బి. విశ్వశాంతి నిర్వహించారు. ఎన్ వీరబాబు, కోర్టు పిసి. ( కోర్టు డ్యూటీ ఆఫీసర్)బి రామకృష్ణ లు సహకరించారు.

# తండ్రిపై తనయుడి కర్రతో దాడి

**- చికిత్స పొందుతూ మృతి**

గుండాల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:

తండ్రి పై తనయుడి దాడిలో చికిత్స పొందుతూ తండ్రి మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. గుండాల సీఐ రవీందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 21 తారీకున మండల పరిధిలోని తూరుబాక గ్రామం లోని ఈసం బోతయ్య (56) ను అతని చిన్న కుమారుడు ఈసం స్వామి ఆస్తి వివాదంలో గొడవ పడుతూ తలపై కర్రతో కొట్టాడు. దీంతో బోతయ్య స్పృహతప్పి పడిపోయాడు. కుటుంబ సభ్యులు 108 వాహనంలో గుండాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఖమ్మం మమత హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్న తరుణంలో ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈసం స్వామి మద్యానికి బానిసై తరచు ఆస్తి విషయంలో తండ్రితో తరచుగా గొడవపడేవాడు. ఈ క్రమంలో ఈ సంఘటన జరిగిందని తెలిపారు.

# పహల్గాంలో పర్యాటకులకు చంపిన ఉగ్రవాదులను ఉరితీయాలి

**-హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో భారతీయ పర్యాటకులను అతిక్రూరంగా చంపిన ఉగ్రవాదులను వెంటనే పట్టుకుని ఉరి తీయాలని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని హిందూ ఐక్యవేదిక నాయకులు, పలువురు స్వచ్ఛంద సంఘాల నాయకులు పేర్కొన్నారు. సోమవారం హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ప్రధానార్చకుడిగా విధులు నిర్వర్తిస్తున్న కోటి రామస్వరూప్ నేతృత్వంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ తాతగుడి సెంటర్ నుంచి మొదలై భద్రాద్రి దేవస్థానం, శ్రీఅభయాంజనేయస్వామి వారి దేవాలయం, భద్రాచలం అంబేద్కర్‌సెంటర్, పాతమార్కెట్‌ల మీదుగా తాతగుడి సెంటర్‌లోని



దాసాంజనేయస్వామి వారి దేవస్థానం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ .. ఈ ఉగ్రవాది దాడి అత్యంత పిరికిపంద చర్యగా ఉద్ఘటించారు. దొంగచాటుగా దేశంలోకి ప్రవేశించి భారతీయులను చంపడం దుర్మార్గమని ఈ ఘటనను కులమతాలకు అతీతంగా భారతీయులందరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో శ్రీఅభయాంజనేస్వామి వారి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ డా.జయభారతి, కురిచేటి శ్రీనివాసరావు, కంభంపాటి సురేష్‌కుమార్, గట్టు వెంకటాచారి, లయన్స్ క్లబ్ సభ్యులు, షిరిడిసాయిబాబా, దాసాంజనేయస్వామి వారి, దేవాలయాల కమిటీ సభ్యులు, వికాస తరంగిణి మహిళలు, పలు స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**-కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**

కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉద్రవాదుల దాడిని నిరసిస్తూ సోమవారం సాయంత్రం ర్యాలీ చేపట్టారు. ఘటనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే పట్టుకుని ఉరి తీయాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వచ్ఛంద సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# రాష్ట్ర స్థాయి ఆర్చరీ క్రీడల్లో ఐటిడిఏ భద్రాచలంకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్

**-క్రీడాకారులను అభినందించిన ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

వైజాగ్ లోని గీతం యూనివర్సిటీలో వివిధ రాష్ట్రాలు పాల్గొన్న రాష్ట్రస్థాయి గిరిజన ఆర్చరీ క్రీడలలో ఐటీడీఏ భద్రాచలం ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించడం చాలా సంతోషకరమని క్రీడల యొక్క విజయాత్ర ఇంతటితో ఆగకుండా జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని భద్రాచలం ఐ టి డి ఏ కు మంచి గుర్తింపు తీసుకొని రావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు తన ఛాంబర్ లో ఏప్రిల్ 25, 26, 27 తేదీలలో వైజాగ్ లో జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన ఆర్చరీ క్రీడలలో ఆంధ్ర ప్రదేశ్,కేరళ, రాజస్థాన్, ఒరిస్సా, అండమాన్ నికోబార్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి గిరిజన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్న ఆర్చరీ క్రీడలలో భద్రాచలం ఐటీడీఏ తరపున ఆశ్చర్య క్రీడలలో పాల్గొని బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్న క్రీడాకారులకు ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలుపోటములు అనేది సహజమని ఆడే ప్రతి ఆట గెలవడానికి



ప్రయత్నించాలని అన్నారు. టీం మొత్తం కలిసికట్టుగా ఉండి పీడీలు పీఈటీలు కొచులు విద్యార్థిని విద్యార్థులకు అందించిన సహాయ సహకారాలు, సలహాలు, సూచనల వలన ఇంతటి పెద్ద విజయం సాధించారని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా ప్రతిరోజు ఆర్చరీతోపాటు ఇష్టమైన క్రీడలలో పాల్గొని మీయొక్క ఆటను మెరుగుపరచుకొని అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని అత్యధిక పథకాలు సాధించి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించుకోవాలని ఆయన అన్నారు. ఐటీడీఏ భద్రాచలం, గిరిజన సంక్షేమ శాఖ కచనపల్లి క్రీడా పాఠశాల నుండి 08 మంది క్రీడాకారులు పాల్గొన్నారనీ, 04 మంది పీడీ, పీఈటీస్ కోచులుతో కలిపి12 మంది రాష్ట్రస్థాయి గిరిజన ఆర్చరీ క్రీడల్లో పాల్గొని అండర్ 19, అండర్ 20, సీనియర్, జూనియర్ బాలబాలికలు పాల్గొని క్రీడలలో విజయం సాధించి ఓవరాల్ ఛాంపియన్షిప్ గెలుచుకొని మన ఐటీడీఏ కు మంచి పేరు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మరియు పిడి, పిఈటి ,కోచులకు అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. పిల్లలు చదువుతోపాటు ఇష్టమైన క్రీడలలో తప్పనిసరిగా పాల్గొనాలని, క్రీడలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని మారుమూల ప్రాంతాల్లో ఉన్న గిరిజన పిల్లలు దృఢంగా మంచి మేధాశక్తి కలిగి ఉంటారని, వారికి ఇష్టమైన క్రీడలలో తప్పనిసరిగా ప్రోత్సాహం అందిస్తే విజయం సాధించి మెడల్స్ సాధించి పెడతారని అన్నారు. మీకు కావాల్సిన క్రీడా మెటీరియల్స్ తప్పనిసరిగా అందిస్తానని ఆయన అన్నారు. అనంతరం రాష్ట్రస్థాయి ఆర్చరీ క్రీడలలో పాల్గొనీ మెడల్స్ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పథకాలు అందించి అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకట్ నారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు నాగ శ్యామ్, వాచ్ఎం వెంకటేశ్వర్లు, కోచ్ మారెప్ప విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదదాడిలో మరణించిన వారికి ఘననివాళి

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో మరణించిన భారత పర్యాటకులకు నివాళులు అర్పిస్తూ ఆల్‌పెన్షనర్స్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈటె ఉదయ్, ఆల్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు, ఆల్ పెన్షనర్స్ డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ఈటె రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి.ప్రసాద్, డి.కృష్ణమూర్తి, ఎస్.రాజబాబు, మాదిరెడ్డి రామ్మోహనరావు, సుబ్బయ్య చౌదరి, ఎస్.రాజబాబు, టి.శివ ప్రసాద్, గొర్సా మురళీకృష్ణ, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, రంగయ్య, జి.వి.రమణ. రంగు రమణారావు, ఏఎస్ఐ నరసింహారావు, మల్యాల కిషన్ రావు, కొండలరావు, చుక్క రాంబాబు, వీ.రాంబాబు, అక్కయ్య, సూరిశెట్టి కృష్ణ, నాలం సత్యనారాయణ, చింతా రాధాకృష్ణ, సీత్య నాయక్, నిర్మలానందం తదితర విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలి -సీపీయం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలం జడ్.వీరభద్రపురం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆ గ్రామాన్ని సందర్శించి మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేస్తున్న కూలీలకు పెండింగ్ డబ్బులు చెల్లించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కొర్స చిలకమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదేవిధంగా మిషన్ భగీరథ పైప్ లైన్లు వేశారు కానీ పైపులు వేయడం మర్చిపోయారని మండిపడ్డారు. గ్రామపంచాయతీ మంచినీళ్ల కోసం వేసిన మోటర్ రిపేర్ పేరుతో అధికారులు తీసుకువెళ్ళిన ఇంతవరకు తీసుకువచ్చి వేయలేదని వెంటనే బాగు చేయించి త్రాగునీరు అందించాలని కోరారు. గ్రామంలో ఇంకా అనేక సమస్యలు అంతర్గత రోడ్లు సమస్యలు పరిష్కారం చేయాలని లేదంటే రానున్న కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొమరం చంటి, సొసైటీ డైరెక్టర్ కొమరంభద్రమ్మ, తిరుపతమ్మ, సర్వేశ్వరరావు, రఘు, చిట్టిబాబు ,వెంకటేశ్వర్లు ఇంకా తదితరులు పాల్గొన్నారు.




# దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే డా.తెల్లం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలం లోని చింతగుప్ప పంచాయతీ, సజ్జానపురం గ్రామంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ ప్రతిష్ట ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజా కార్యక్రమం చేశారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటు పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ సమీపంలో ఉన్న



చింతగుప్ప వాగును ఆయన పరిశీలించారు వాగుకు చెక్ డాం నిర్మిస్తే రైతులకు ఎంతో ఉపయోగకరమని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ నిర్మాణానికి చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లంక శ్రీనివాసరావు మట్ట వెంకటేశ్వరరావు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై డ్రైనేజీ నీరు

**-ప్రమాదాలకు గురవుతున్న స్థానికులు**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

పట్టణంలోని రాజుపేట కాలనీలో యజ్ఞజ స్కూల్ ఎదురుగా రహదారిపై



మురుగునీరు చేరి అటుగా వెళుతున్న వాహనదారులు, పాద చారులు ప్రమాదాలకు గురవుతున్నట్లు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునే బడా బాబులకు అవసరం లేని చోట్ల రోడ్లు, డ్రైనేజీలు వేస్తున్నారని, పేదలు నివసించే కాలనీలో డ్రైనేజీ లేక అవస్థలు పడుతుంటే గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవట్లేదని అన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేసినప్పటికీ చోద్యం చూస్తున్నారు తప్ప పట్టించుకోవట్లేదని ఆరోపించారు. గ్రామ పంచాయతీకి వచ్చే నిధులు ఏం చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే గ్రామపంచాయతీ ఈవో స్పందించి డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, లేదా పెద్ద ఎత్తున నిరసన ఉంటుందని సిపిఎం పార్టీ కార్యదర్శి గడ్డం స్వామి, పార్టీ సీనియర్ నాయకురాలు లీలావతి, స్థానికులు డిమాండ్ చేశారు.

# నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం ఆర్టీసీ డిపోలోని సమస్యలను తెలుసుకోవడానికి నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమాన్ని తలపెట్టినట్లు డిపో మేనేజర్ తిరుపతి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఆర్టీసీ ప్రయాణికులు తమ సమస్యలను, సూచనలను ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఫోన్ నెంబర్ 9959225960ను సంప్రదించాలని తెలియజేయాలని కోరారు

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో మాజీ కౌన్సిలర్లను పక్కన పెట్టాలి

**- ఇందిరమ్మ కమిటీ సభ్యులు పారదర్శకంగా నిరుపేదలను ఎంపిక చేయాలి**

**- వెన్నెల నగర్ లబ్ధిదారుల సమస్యపై ఎమ్మెల్యే స్పందించాలి**



**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డులలో ఉన్న నిరుపేదలకు 807 మందికి 75 గజాల చొప్పున స్థలం గత ప్రభుత్వం ఇచ్చింది వారందరికీ ఎలాంటి కండిషన్ లేకుండా ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఇవ్వాలని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు మాజీల పెత్తనం ఉండదని కోరారు, పోలీసులు అనుమతి లేదని అనుమతి లేనిది ధర్నాలు చేయవద్దని హెచ్చరించడం ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కన్వీనర్ జలాల్ డిమాండ్ చేశారు. వెన్నెల నగర్ లబ్ధిదారులకు అన్యాయం చేయాలని కొంతమంది చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనరులకు ఇండ్లు ఇస్తే అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో మాజీ కౌన్సిలర్ల ప్రాధాన్యత అస్సలు ఉండకూడదని ఆయన అధికారులను కోరారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు సైతం లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు రామవరం ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారికి ఎలాంటి హక్కు పత్రాలు లేకపోవడంతోనే ఇండ్లు మంజూరయ్యే అవకాశం కనబడడం లేదని ఆయన తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో సైతం స్థలాలకు అతి తక్కువ మందికి పట్టాలు ఉండడంతో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లో కూడా తీవ్ర అన్యాయం జరగబోతుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెన్నెల నగర్ లబ్ధిదారులకు న్యాయం చేయడంలో స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కొత్తగూడెం 36 వార్డుల విషయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణలో చేయాలని ఆయనే విజ్ఞప్తి చేశారు.

# 30న హెడ్ ఆఫీస్ వద్ద మహా ధర్నాను జయప్రదం చేయాలి..

**- సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కార్మిక సంఘాల జేఏసీ నాయకుల పిలుపు**




**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:**

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని కోలిండియా జీతాలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘ రాష్ట్ర నాయకులు బి మధు, కరుణాకర్, యాకయ్య , గోపాలరావు , కందగట్ల సురేందర్ లు పిలుపునిచ్చారు. నేడు కార్పొరేట్ , ఏరియా , రుద్రంపూర్, బంగ్లోవ్, రైటర్ బస్తి, సివిల్ సింగరేణి పని ప్రాంతాల వద్ద విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘ జెఏసి నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి జీతాల పెంపుదల కోసం దశల వారి పోరాటాలు చేస్తున్నామని జీతాల పెంపుదల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు త్వరలోనే పెంచుతామని సింగరేణి సీ అండ్ ఎం డి బలరాం నాయక్ యూనియన్ నాయకులకు హామీ ఇచ్చిన సంగతిని మరిచారన్నారు. కనీస వేతనాలు (ప్రభుత్వ ఉత్తర్వు) జి ఓ 22 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచే విధంగా మేడే సందర్భంగా ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు . మేడేలోపు జీతాలు పెంచకపోతే తదనంతరం అన్ని యూనియన్ల తో కలుపుకొని జెఏసి ఆధ్వర్యంలో పోరాటం ఉధృతంగా కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ నెల 30 తేదీన సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు నిరసన దీక్ష చేపట్టి మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు భూక్య రమేష్ జాటోత్ కృష్ణ, అనిల్ ,రవి,గూగులోత్ సక్రాం,సంజీవ్ ,శేఖర్ ,రాజేష్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వకపోతే ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకుంటాం

**- పేదలతో కలెక్టర్ ఆఫీసును ముట్టడిస్తాం**

**- పేదల పక్షాన నిలిచి పోరాడి ఇల్లులు సాధించుకుంటాం**

**- బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్**

**కామేపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:**



ఇల్లులు లేని నిరుపేదల కు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వక పోతే ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటనలను అడ్డు కుంటామని, అవసరమైతే పేద లతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని బిజె పి జిల్లా కార్యవర్గ సభ్యులు జా లే శ్రీను యాదవ్ సోమవారం హెచ్చరించారు. పేదల పక్షాన నిలిచి అర్హులైన నిరుపేదలకు ఇల్లులు వచ్చేంత వరకు అలు పెరగని పోరాటాలు నిర్వహి స్తామని స్పష్టం చేశారు. కామేపల్లి మండలం మద్దులప ల్లిలో ఇల్లులు లేని నిరుపేదల ను కలిసి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీను యాదవ్ మాట్లాడుతూ నిరుపేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు చాలా మం ది ఉన్నారని తెలిపారు. అయి తే లబ్ధిదారుల ఎంపికలో అవ కతవకలు జరగకుండా



ఇందిరమ్మ కమిటీ బాధ్యతగా వ్యవ హరించేలా అధికార యంత్రాం గం ప్రత్యేక చొరవ తీసుకోవాల ని కోరారు. ఇళ్లు ఉన్న వాళ్లకు, ఆర్థికంగా బలపడి, భూములు ఉన్నా వాళ్ల పేర్లు ఖరారు చే యాలని చూస్తున్నారని తెలి పారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కనకయ్య, ఎంపీడీవో జి.రవీం దర్ లబ్ధిదారుల ఎంపిక, జాబి తా తయారీలో పారదర్శకతను ఇందిరమ్మ కమిటీ పాటించేలా తప్పిదాలు చోటు చేసుకోకుం డా అన్ని చర్యలు తీసుకోవాల ని డిమాండ్ చేశారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# భారత దేశ చరిత్ర లోనే కనివిని ఎరుగని రీతిలో సభ విజయవంతం

**- వనమ వెంకటేశ్వరరావు**

**కొత్తగూడెం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:**



నా నలబై ఏళ్ళ రాజకీయ జీవితంలో ఇలాంటి సభ చూడలేదని, సభ విజయవంతం అయిందని మాజీ మంత్రి వనమ వెంకటేశ్వర రావు అన్నారు. నభూతో న భవిష్యత్ అన్న రీతిలో ప్రజలు స్వచ్ఛందంగా లక్షలాదిగా తరలి వచ్చారు. ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీకి తిరుగులేదు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ పార్టీలని బొంద పెట్టడం ఖాయం. కొత్తగూడెం నియోజక వర్గం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడం హర్షణీయం.. నా పై ఎంతో నమ్మకం, విశ్వాసం తో సభకు వచ్చిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.

# అనాధ శరణాలయంను సజావుగ నడపండి...

**- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్**



**కొత్తగూడెం లీగల్ , ఏప్రిల్ 28 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మండలం వినాయకపురం లో ఉన్న పిల్లల ఆశ్రమాన్ని సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి పిల్లలకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వహకుడు ను అడిగి తెలుసుకున్నారు.పిల్లల సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన పిల్లలకు సంరక్షణ, విద్య, ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రిజిస్టర్ లు ఆశ్రమం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్, సౌచలయాలు ను పరిశీలించారు. ఆశ్రమంను సజావుగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, అశ్వారావుపేట ఎస్.ఐ రామ్మూర్తి పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రత్యేక చర్యలు

**- భద్రాద్రి కొత్తగూడెం ఎస్ఈ మహేందర్**

**కొత్తగూడెం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:**

వేసవిలో విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి లోడ్ కు అనుగుణంగా అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహెందర్ పేర్కొన్నారు. గత నవంబర్ నెల నుండి వేసవి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని తెలిపారు. అందుకు అనుగుణంగా లోడ్ పెరిగే అవకాశం ఉన్న చోట్ల మామకన్ను(గుండాల మండలం), గుండాల(గుండాల మండలం), ఆళ్ళపల్లి(ఆళ్ళపల్లి మండలం), సత్యనారాయణపురం(చర్లపల్లి మండలం) 33/11 కెవి సబ్ స్టేషన్ల ప్రాంతాలలో కొత్తవి 4 పవర్ ట్రాన్స్ఫార్మర్లను నెలకొల్పామని, పాల్వంచ(పాల్వంచ మండలం), మల్కారం(దమ్మపేట మండలం), అంకంపాలెం(దమ్మపేట మండలం), లింగాలపల్లి(దమ్మపేట మండలం), నారంవారిగూడెం(అశ్వారావుపేట మండలం) ప్రాంతాలలో 5 (3.15 నుండి 5.0 ఎంవీఏ 5.0 నుండి 8.0 ఎంవీఏ) పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచడం జరిగిందని వివరించారు. ఈ ప్రాంతాలలో మామకన్ను(గుండాల మండలం), గుండాల(గుండాల మండలం), ఆళ్ళపల్లి(ఆళ్ళపల్లి మండలం), సత్యనారాయణపురం(చర్లపల్లి మండలం) పవర్ ట్రాన్స్ఫార్మర్లను కొత్తవి, సామర్థ్యం పెంచడం వలన విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నివారించగలిగాం అని తెలిపారు. అలాగే ఇప్పటివరకు 288 కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని, 52 ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచామని చెప్పారు. ఇలా కొత్త ట్రాన్స్ఫార్మర్లు, ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంచడం వలన ఓవర్ లోడ్ ఇబ్బంది లేకుండా చేయగలిగామని అన్నారు. ఈ ప్రాంతాలలో కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, భద్రాచలం, బూర్గంపాడు, సారపాక, మణుగూరు, అశ్వారావుపేట, దమ్మపేట, చుంచుపల్లి, సుజాతనగర్, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, టేకులపల్లి, బొమ్మనపల్లి, లక్ష్మిదేవిపల్లి, జూలూరుపాడు; ఓవర్ లోడ్ తగ్గించగలిగామని, గత నవంబర్ నెల నుండి నిరంతరంగా మోలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకుంటూ వేసవి కాల ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లడం జరిగిందని చెప్పారు. ఇదివరకు 33/11 కేవి సబ్ స్టేషన్లలలో ఒకే వీసీబీ పై 2 లేదా అంతకంటే ఎక్కువ సంఖ్యలో గల 11 కేవీ ఫీడర్లు ఉండేవి. ఇలా కలిసి ఉన్న ఫీడర్ల లో అంతరాయాలు ఏర్పడినప్పుడు ఒక ఫీడర్లో అంతరాయం ఏర్పడితే, అంతరాయం ఉన్న ఫీడరుతో పాటు మిగతావాటికీ కూడా అంతరాయం ఏర్పడేది , దీనిని నివారించడానికి ప్రత్యేక కార్యాచరణ ద్వారా బే ఎక్స టెన్షన్/ ప్రత్యేకమైన వీసీబీ(వ్యాకూమ్ సర్క్యూట్ బ్రేకర్ ఏర్పాటు చేయడం జరిగింది. తద్వారా అన్ని ఫీడర్ లు వేరుగా చేయడం వలన విద్యుత్ అంతరాయాలు తగ్గాయని వివరించారు. ఇలా ఇప్పటివరకు 11 వీసీబీలు ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా కొత్తగూడెం, చుంచుపల్లి, బొమ్మనపల్లి, జూలూరుపాడు, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, గుండాల, సారపాక, దుమ్ముగూడెం పరిధిలోని ప్రాంతాలకు అంతరాయాలు తగ్గించగలిగామన్నారు. 33 కేవీ ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థ అనేది ఒక 33/11 కేవీ సబ్ స్టేషన్ నుండి మరొక 33/11 కేవీ సబ్ స్టేషన్‌కు, అలాగే ఒక 33/11 కేవీ సబ్ స్టేషన్ నుండి మరొక 132/33 కేవీ సబ్ స్టేషన్ కు, ఇదే విధంగా 33కేవీ లైన్ నుండి మరొక 33 కేవీ లైన్ కు మధ్య అనుసంధానంగా ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందచేయడం సులువుగా ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాల వలన లేదా సాంకేతికంగా సమస్యలు ఏర్పడినప్పుడు లేదా సబ్ స్టేషనల నిర్వహణ చేపడుతున్నప్పుడు అంతరాయం ఏర్పడకుండా ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందచేయడానికి ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ఎంతగానో దోహద పడుతుందని వివరించారు. ఇప్పటివరకు 12.305 కిలోమీటర్ల మేర లింగాలపల్లి(దమ్మపేట మండలం), పడమటి నర్సాపురం(జూలూరుపాడు మండలం), మల్లారం(దమ్మపేట మండలం), నాయుడుపేట(దమ్మపేట మండలం), సారపాక(బూర్గంపాడు మండలం) సబ్ స్టేషన్ల కు ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. లింగాలపల్లి, పడమటి నర్సాపురం, మల్లారం, నాయుడుపేట, సారపాక పరిధిలోని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించేందుకు ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ఉందని అన్నారు. కొని చోట్లా పనులు పురోగతిలో ఉన్నవని వివరించారు. ఎక్కడైతే వోల్టేజ్ కు అనుగుణంగా హెచ్చు తగ్గులు లేకుండా ఉండటానికి లైన్ లలో 45 - 600 కేవీఏఆర్ కెపాసిటర్ బ్యాంకులు క్షేత్ర స్థాయిలో పెట్టడం జరిగిందని, అలాగే 33/11 కేవీ సబ్ స్టేషన్లో 8 1 ఎంవీఆర్ /2 ఎంవీఆర్ కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వీటి వలన విద్యుత్ సరఫరా వ్యవస్థలో రీయాక్టివ్ పవర్ కాంపన్సే షన్ ద్వారా పవర్ ఫ్యాక్టర్ ఘననీయంగా మెరుగు పరచడానికి దోహదపడుతుందని, వీటి వలన విద్యుత్ సరఫరాలో లైన్స్ల ఓవర్ లోడ్ కాకుండా నియంత్రిస్తున్నదన్నారు . టెక్నికల్ నష్టాలు ఘననీయంగా తగ్గుతాయాని, పరికరాల మన్నిక కూడా చాల కాలం పెరుగుతుందని అన్నారు. ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకొని పూర్తిగా వేసవికి సమాయత్తం అయినం కాబట్టే, ఎటువంటి అంతరాయాలు లేకుండా మెరుగైన విద్యుత్ విద్యుత్ సరఫరా అందించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి నిబద్ధత్తో పనిచేయడం వలనే సాధ్యమైందని తెలిపారు. రాబోయే కాలానికి డిమాండ్ కు అనుగుణంగా మోలిక సదుపాయాలు కల్పించడానికి 5, 10 సంవత్సరాల కాలానికి సంబంధించి డిస్కం పరిధిలో కొత్తగా నెలకొల్పే సబ్ స్టేషన్లు, కొత్తగా వేసే లైన్లు, కొత్తగా పెంచే పవర్ ట్రాన్స్ఫార్మర్ల పై ఇప్పడి నుండి సమాయత్తం అవుతున్నామని అందుకు సంబందించిన కసరత్తుకు శ్రీకారం చుట్టామని అందుకు సంబంధించి వివరణాత్మక నివేదిక తయారు చేస్తున్నామని చెప్పారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- పాలేరు బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవి కుమార్**

**నేలకొండపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:**

సంఘటన సంరచన సంస్థగత కార్యశాల అభియాన్ కార్యక్రమం లో భాగంగా సోమవారం నేలకొండపల్లి నందు మండల బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో మండలం బిజెపి అధ్యక్షులు పాగర్తి సుధాకర్ అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. ముందుగా జమ్మూ కాశ్మీర్ లో పహాల్గాంలో పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దాడిని నిరసన వ్యక్తం చేసి ఉగ్రదాడి పట్ల చనిపోయిన వారికీ రెండు నిముషాలు మోనం పాటించారు. ఈ



కార్యక్రమంకు ముఖ్య అతిధులు గా విచ్చేసిన పాలేరు బీజేపీ ఇంచార్జ్ నున్నా రవి కుమార్, మండల ప్రభారీ నెల్లూరి బెనర్జీ మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాల్లో బూత్ కమిటీలు, మండల కమిటీలు బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలిపించేలా ప్రతి కార్యకర్త కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు అర్హులైన వారి అందరికి రాష్ట్ర ప్రభుత్వ పథకాల్లో రాజకీయ జోక్యం లేకుండా లబ్ధిదారులను ఎంపిక చెయ్యాలని డిమాండ్ చేశారు.లేని పక్షం లో ప్రత్యక్ష ఆందోళన చెప్పడ్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా నాయకులు నాయకులు కోటి హనుమంత రావు, మన్నే కృష్ణ రావు,భువనాసి దుర్గా రావు, షేక్ షర్ఫుద్దిన్, మండల నాయకులు మీగడ గోపి, సూరేపల్లీ జ్ఞానరత్నం, సయ్యద్ మోహినూద్దీన్, మల్లెబోయిన గోవింద రావు,గెల్లా చక్రపాణి, నున్నా వెంకయ్య, అడపాల వీరబాబు, కందరబోయిన వెంకటరమణ, కంటు లక్ష్మినారాయణ, మార్తి వెంకటేశ్వర్లు, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి, ఎలిగేటి వెంకటేష్, గెల్లా అఖిల్, గెల్లా సాయి,దివాకర్, సామినేని మురళి, రామచారి,గెల్లా ప్రవీణ్, తోగిటి నాగచారి,ఎలిగేటి గిరి, తోళ్ళ నాగరాజు, రాపల్లి కొండలు,సూరేపల్లి వెంకటేశ్వర్లు, మార్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయుటకు సొసైటి సిద్ధం

**- సొసైటీ అధ్యక్షుడు మండె**

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:**



రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయడమే సొసైటీ లక్ష్యమని కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు హనుమంతరావు అన్నారు సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలం లోని అనిశెట్టి పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంను సొసైటి ఛైర్మన్ మండె వీరహనుమంతరావు ప్రారంబించారు. ఈ సందర్బంగా సొసైటి ఛైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లడతూ ... ప్రభుత్వం ఇస్తూన్న క్వింటాకు రూ. 500/ ల బోనస్ ను ప్రతి రైతుకు అందించటమే లక్ష్యంగా మా సంఘ పరిధిలో మొత్తం 12 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించటం జరుగుతుందని, రైతు పండించిన ఆకరి గింజకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని, కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వ మద్దతు ధర మరియు బోనస్ పొందాలని, రైతులు తప్పని సరిగా ధాన్యం ను శుభ్రపరిచి, మంచి ధాన్యన్ని కొనుగొలు కేంద్రాలకు తీసుకురావాలని, అలాగే ధాన్యం యొక్క తేమశాతం 17 వచ్చే వరకు ఆరబెట్టుకొని అప్పుడు తినివీ గారి వద్ద టోకేన్ తీసుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావలాని ప్రతి రైతుకు నిబందనలు పాటించాలని, రైతులకు సేవచేయుటకు మా సంఘం తరుపున మేము సిద్దంగా ఉన్నమని తెలియజేసారు, రైతులు ఎవ్వరు ఆందోళన చేందవలసిన అవసరం లేదని, రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని తెలియజేసారు. ప్రభుత్వ మద్దతు ధర సన్నరకం ధాన్యం నకు ప్రతి క్వింటాకు రూ. 2320/ మరియు అధనంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే బోనస్ రూ. 500/ లు ఒక క్వింటా మొత్తం రూ. 2820/ మరియు కామన్ రకం నకు ఒక క్వింటాకు రూ. 2300/ లు ఉంటుందని, రైతులు సిబ్బందికి సహకారించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాస్ రావు, సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, రైతులు ఇలాసాగరాపు, వెంకటనర్స య్య, సంగెం రాము, సంగెం భాస్కర్ రావు, జాల్లారాపు శ్రీనివాస్ రావు, వెలిశాల రమేష్, కొనుగోలు కేంద్రం ఇన్ చార్జ వెలిశాల సందీప్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్**

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:**



జూన్ 9 నుండి జూన్ 14వ తేదీ వరకు చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని సోమవారం దమ్మపేట కోర్ట్ లో న్యాయవాదులతో సమావేశం ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ నిర్వహించారు.. ఈ లోక్ అదాలత్ లో బ్యాంకు వారు మరియు చిన్న చిన్న ఆర్థిక సంస్థలు, ప్రతివాదులు అందరు వారి సంబంధిత కోర్టులకు వెళ్లి రాజీ కొరకు ప్రయత్నం చేసి త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో దమ్మపేట మేజిస్ట్రేట్ భవాని, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, దమ్మపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సతీష్, న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

# ట్రంప్ చేతిలో కీలుబొమ్మగా మారిన మోడీ..

- ప్రపంచ దేశాలపై ట్రంప్ వాణిజ్య యుద్ధం...
- పహల్గాం ఉగ్రవాదుల దాడులు అత్యంత హేయమైన చర్య
- నెల రోజులపాటు రైతు సమస్యలపై దృష్టి సారించాలి..
- డివిజన్ సదస్సులో పోతినేని వెల్ల డి



చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 28 :

పహల్గాం ఉగ్రవాదుల దాడులు అత్యంత హేయమైన చర్య యని, సిపిఎం ఈ ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండిస్తుందని, సుంకాల పేరుతో ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య యుద్ధం ప్రకటించారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. మండల పరిధిలోనే నాగులవంచలో సిపిఎం మధిర డివిజన్ విస్తృతస్థాయి సమావేశం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టులు లేని ప్రభావం నుంచి ప్రస్తుతం ప్రపంచం కమ్యూనిస్టుల ప్రభావం కలిగిన స్థానంలోకి వస్తున్నాయన్నారు. మిత్ర, శత్రు దేశాలు అనే తేడా లేకుండా తను ఇష్టానుసారంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధిస్తున్నారని విమర్శించారు. కానీ కమ్యూనిస్టు దేశమైన చైనా ట్రంప్ విధానాలకు దీటుగా సమాధానం చెబుతుందన్నారు. పెట్టుబడిదారీ విధానాలను ఢీకొట్టగలిగే శక్తి కమ్యూనిస్టు దేశాలకు మాత్రమే ఉంటుందన్నారు. ప్రపంచ దేశాలలో యుద్ధాలు సృష్టించాలనేది ట్రంప్ విధానమని విమర్శించారు. ఈ విధానాలను అనేక దేశాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. ట్రంప్ కస్టమ్స్ సుంకాల విధింపు పై మన దేశ ప్రధాని నరేంద్ర మోడీని అమెరికా విలేకరుల ప్రశ్నిస్తే దీటుగా సమాధానం చెప్పకుండా ట్రంప్ తో మాట్లాడతామని చెప్పటం బాధాకరమన్నారు. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకంగా అమెరికాలో పెద్ద ఎత్తున 29 రాష్ట్రాల నుంచి నిరసన వ్యక్తం అయింది అన్నారు. ప్రపంచంలో పరిణామాలు వేగంగా మారుతున్నాయని, ఈ పరిణామాలు కమ్యూనిస్టు పార్టీలకు బలం చేకూర్చే విధంగా ఉన్నాయన్నారు. ఉగ్రవాదులు దాడులలో హిందువులు, ముస్లింలు మృతి చెందారని ఇది అత్యంత హేయమైన చర్యగా సిపిఎం పరిగణిస్తుంది అన్నారు. ఉగ్రవాద, టెర్రరిస్ట్ దాడులను సిపిఎం నిత్యం వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. దేశంలో ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో పాలకులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ఆ చర్యలకు సిపిఎం పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటిస్తుందని స్పష్టం చేశారు. ఉగ్రవాదం దేశానికి ప్రమాదకరంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా మొట్టమొదట ఉగ్రవాద దాడులను వ్యతిరేకించింది, నిరసన తెలిపింది సిపిఎం మాత్రమే అన్నారు. ఉగ్రవాదుల దాడులను మతానికి ఉపయోగించుకునే విధంగా ఎవరు ప్రయత్నం చేసినా తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. బిజెపి దేశం మధ్య విభజన చేయాలని ప్రయత్నాలు చేస్తుందని, ఆ ప్రయత్నాలను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది, అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద విధానాలు దేశ ప్రజలకు ప్రమాదకరమైనవి అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏది చెప్తే దానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల ఊపుతున్నాడని ఎద్దేవా చేశారు. అభివృద్ధి నిరోధక విధానాలను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నెలరోజులపాటు రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మధిర డివిజన్ ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, రైతులు ఎక్కువగా ఉన్న ప్రాంతం అన్నారు. క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలు రైతులను నష్టపరిచేవిగా ఉన్నాయన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయించి చట్ట పద్ధతి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మధిర డివిజన్ సాగర్ నీటి సమస్య ఎదుర్కొంటుందని, సాగర్ ఆయకట్టు కూడా ఎక్కువగా ఉందన్నారు. వ్యవసాయాన్ని కాపాడుకోవడానికి రైతులను రక్షించుకునేందుకు రైతు పోరుబాట తప్ప మరో మార్గం లేదన్నారు. రైతు ఉద్యమాల నిర్మాణం కోసం జరిగే గ్రామ, మండల, డివిజన్ రైతు సదస్సులను జయప్రదం చేయాలని ఆయన కోరారు. తొలుత సంతాప తీర్మానాన్ని ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ ,బొంతు రాంబాబు మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడారు. సిపిఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు ఐదు మండలాల కార్యదర్శులు రాచపంటి రాము, కిలారు సురేష్, మంద సైదులు, పడకంటి మురళి, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు పాపినేని రామ నరసయ్య, పయ్యావుల ప్రభావతి, దివ్వెల వీరయ్య, శీలం నరసింహారావు ముదిగొండ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం ఆయా గ్రామాల పార్టీ ముఖ్య బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సుశీలమ్మకు సిపిఐ ఘన నివాళి

- నివాలర్పించిన సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం
- నివాలర్పించిన పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు

బోనకల్, ప్రభాతవార్త :





సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి తూము ప్రకాశ రావు సతీమణి, రాయన్నపేట మాజీ సర్పంచ్, సిపిఐ నాయకురాలు తూము సుశీలమ్మ (85) అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందారు. మృత దేహాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్, కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, తాటి వెంకటేశ్వర్లరావు, ఏనుగు వెంకటేశ్వరరావు, యర్రా బాబు, ఏనుగు గాంధీ.ఏపూరి లతదేవి.బెజవాద రవి, మందడపు రాణి, తోట రామాంజనేయులు, యంగల ఆనందరావు,పోటు కళావతి, తాటి నిర్మల తదితరులు పార్టీ పతకాన్ని కప్పి, పూలమాలలతో నివాళులు అర్పించారు. మృతురాలికి కుమారుడు, ఇద్దరూ కుమార్తెలు ఉన్నారు. కుమారుడు సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, అల్లుళ్ళు బత్తినేని నాగప్రసాదరావు, పారా శ్రీనివాసరావు, కూతుళ్ళు బత్తినేని నీరజ, పారా వనజలు. మనవళ్ళు ప్రముఖ ఎన్ఆర్ఐలు బత్తినేని ప్రకాష్, బత్తినేనీ రాకేష్, తూము ప్రకాష్ లు. సుశీలమ్మకు నివాళులు అర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పోతినేని సుదర్శన్, టీడీపీ రా ష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లమల వెంకటేశ్వరావు, ప్రముఖ వైద్యులు పారుపల్లి గోర్కీ, సిపిఎం జిల్లా కమిటీ



సభ్యులు దొండపాటి నాగేశ్వరావు, సిపిఎం మండల కార్యదర్శి కిలారి సురేష్, కాంగ్రెస్ నాయకులు కరివేద సుధాకర్, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రాంకోటేశ్వరావు, మాజీ జడ్పీటీసీ బానోతు కొండా, టిఆర్ఎస్ నాయకులు చావా హన్మంతరావు, పారా ప్రసాద్, సిపిఐ సీనియర్ నాయకులు వల్లెబోయిన జానయ్య, బొమ్మినేని హన్మంతరావు, పారుపల్లి నరసింహా రావు, కొంగర రామారావు, ఏలూరి పూర్ణచంద్రరావు, వల్లెబోయిన వీరభద్రం, తోటపల్లి ఆనందరావు, మడుపల్లి వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు తమ్మారపు బ్రహ్మయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, మరీదు బరకయ్య, ఆర్ఎంపిడబ్ల్యుఏఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, ఏఐకెస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, ఎన్ఆర్ఐ పేరెంట్ అసోసియేషన్ సభ్యులు మేదరమెట్ల స్వరూపరాణి, కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ముస్లిం సంఘం నాయకులు అబ్బాస్, మస్తాన్ సాహెబ్, ఆర్టీసీ సంఘం నాయకులు ఇమామ్ సా , మాజీ సర్పంచ్ మారుపల్లి ప్రేమ్ కుమార్, టి ఆర్ ఎస్ నాయకులు పారా ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, యంగల కనకయ్య, ఉయ్యూరి రాధాకృష్ణ, వల్లెబోయిన కొండలు, పైడిపల్లి సత్యనారాయణ, జంగా రవికుమార్, వారి కుటుంబ సభ్యులు తదితరులు నివాళులు అర్పించారు.





# చదువుల తల్లి గౌతమికి రూ.25 వేల ఆర్థిక సహాయం

- దృఢ సంకల్పంతో లక్ష్యాన్ని సాధించాలి: మన్నేపల్లి

బోనకల్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని రావినూతల గ్రామానికి గ్రామానికి చెందిన చదువుల తల్లి చేబ్రోలు గౌతమికి సోమవారం ఖమ్మంలో శ్రీనగర్ కాలనీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేబ్రోలు గౌతమికి 25 వేల రూపాయల నగదును బహుమతిగా అందజేసారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ... ఇంటర్ మొదటి సంవత్సరం తన తల్లిదండ్రులు నెలల వ్యవధిలో మృతి చెందినప్పటికీ మనసులో ఎంత విషాదకరమైన బాధ ఉన్నప్పటికీ బాధలన్నీ అధిగమించి విద్యారంగమే జీవితానికి దిక్సూ చిగా అనుకుని క్రమశిక్షణతో చదివి తెలంగాణ రాష్ట్రంలో రెండవ ర్యాంకు సాధించి ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా గౌతమి నిలిచిందని వారు అభినందించారు. రాబోవు రోజుల్లో క్రమశిక్షణతో చదివి దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని వారు కోరారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిని చేరుకొని సమాజంలో అత్యున్నత స్థానం పొందాలని గౌతమికి సూచించారు.. ఏ విద్యార్థి అయినా ఈరోజు కష్టపడి చదివితే రేపటి రోజు ఫలితాలు వారి జీవితాన్ని మార్చే విధంగా ఉంటాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో.. మన్నేపల్లి సత్యనారాయణ, వీరయ్య, గోగినేని వెంకటేశ్వర్లు, చిత్తలూరి రామారావు, ప్రసాద్ రెడ్డి, జానయ్య, డాక్టర్ ఎస్ జె సింహా, బోనకల్ మండలం మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, గౌతమీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు

- మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి

కామేపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహ రెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్య నారాయణ,మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు సోమవారం ఆరోపించారు. కేసీఆర్ కుటుం బం తక్కువ సమయంలో ఎ క్కువ ప్రజాధనం దోచుకుందని ప్రాజెక్టులు, భూముల పేరిట దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలుజేశారని విమర్శించారు. రానున్న యువతరం ఎప్పటికీ కేసీఆర్ను క్షమించదు." అని అన్నారు. కేసీఆర్ రజతోత్సవ సభలో అభివృద్ధి మొత్తం తానే చేసినట్లు పేర్కొన్న వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అద్భుతాలు చేసినట్లు చెప్పడంలో వాస్తవం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కూడా కేసీఆర్ పేర్కొన్నారని, అభివృద్ధి అంశంపై అసెంబ్లీలో చర్చించాలని వారు కోరారు.

# రైతులు మేచ్చే చట్టం... భూ భారతి...

**-చరిత్రలో నిలిచిపోనున్న చట్టం....**

**-భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న ఎంపీ, కలెక్టర్, ఎమ్మెల్యే**

**సత్తుపల్లి ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం రైతులు మెచ్చే విధంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ చట్టం రూపొందించారని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం సత్తుపల్లి లోని వేంసూర్ రోడ్ లోగల రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం2025 పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాఘమయి లతో కలిసి పాల్గొన్నారు. కల్లూరు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ అధ్యక్షతన జరిగిన సభలోఎంపీ మాట్లాడుతూ గతంలో పదేళ్ల పాలించిన సర్కార్ ధరణి చట్టం పేరిట రైతులను కష్టాల పాలు చేసిందని అన్నారు. సర్వే నెంబర్ ఉన్న భూమి పత్రాలలో లేక రైతులు చాలా అవస్థలు పడ్డారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు ప్రత్యేక శ్రద్ధతో ఏడాదిన్నర పాటు జడ్జిలతో న్యాయవాదులతో ఉద్యోగులతో మేధావుతు లు ప్రముఖులతో శాస్త్రీయంగా చర్చించి రైతుల పక్షాన సానుకూల అంశాలు జోడించి ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని



తీసుకొచ్చారని రఘురాం రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో అన్ని ప్రాంతాల రైతులు ఇబ్బంది పడ్డారని ఇప్పుడున్న ప్రభుత్వం అవన్నీ సరిచేస్తూ అన్నదాతలకు అండగా నిలుస్తుందని అన్నారు. ప్రతి భూ కమతానికి ప్రత్యేక నెంబర్ కేటాయిస్తూ భూధార్ కార్డును ఆధార్ కార్డ్ మాదిరిగా పొందాలని సూచించారు. పాసుబుక్కులలో తప్పిదాలను సరి చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ కోరారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూభూ సమస్యల పరిష్కారం సర్వేతోనే సాధ్యం అవుతుందని భావించి భూ భారతి చట్టంలో పొందుపర్చడం జరిగిందని, ఇందులో భాగంగా జి.పి.ఎస్ సాంకేతికతతో కూడిన యంత్రాలతో సర్వే చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామానికి సర్వేయర్లను కేటాయించి సర్వే పూర్తి చేస్తామని, మండలంలో సర్వేయర్ సర్వే సరిగా జరిగినట్లు ధృవీకరణ జరుపుతారని అన్నారు. వారసత్వ భూములకు రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ చేసే ముందు తప్పనిసరిగా కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ తర్వాత మాత్రమే భూ హక్కుల బదలాయింపు జరగాలని కొత్త చట్టంలో చేర్చుకున్నామని, దీని వల్ల వివాదాలకు తావు లేకుండా ఉంటుందని అన్నారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పులు జరిగితే అప్పీల్



చేసుకునేందుకు భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ కోర్టులను ప్రవేశ పెట్టిందని అన్నారు. నిర్దేశిత సమయంలో ప్రజలకు సేవలు అందేలా చట్టంలో అధికారులపై బాధ్యత పెట్టడం జరిగిందని అన్నారు. భూ హక్కుల రికార్డు మ్యూటేషన్ దరఖాస్తులను 30 రోజులలోగా పూర్తి చేయాలని, చేయని పక్షంలో దరఖాస్తు ఆటోమేటిక్ గా ఆమోదం పొందుతుందని కలెక్టర్ అన్నారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ గత ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో ఎవరిని సంప్రదించకుండా ధరణి చట్టం ప్రవేశపెట్టి చాలా మంది రైతులను కష్టాల పాలు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం డిప్యూటీ సీఎం, వ్యవసాయ, రెవెన్యూ శాఖల మంత్రివర్యులు, నిపుణులు, రైతులు, మేధావులతో చర్చించి నూతన చట్టం తీసుకొని వచ్చారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ప్రజలు కోర్టులో పోరాడాలంటే అవసరమైన ఉచిత న్యాయ సలహా కూడా ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ న్యాయబద్ధంగా జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. భూ హక్కుల రికార్డులపై అధికారులు ఇచ్చిన ఆర్డర్ పై అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ వద్ద అప్పీలు చేసుకునే అవకాశం ఉందని, గతంలో సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని ఎమ్మెల్యే రాగమయి అన్నారు. ప్రతి సమస్యపై క్షుణ్ణంగా చర్చించి వాటికి పరిష్కార మార్గాలు పొందుపర్చి భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యేఅన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్ భూభారతి చట్టంలో ఉన్న అన్ని సెక్షన్లను సవివరంగా చదివి ప్రజలకు వివరించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ సత్తుపల్లి తహసిల్దార్ యోగేశ్వరరావు, మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు, పిఏసిఎస్ చైర్మన్ చలిగొండ్ల కిష్టయ్య, చల్లగుండ్ల నరసింహారావు తోట సుజలా రాణి మండల పట్టణ పార్టీ అధ్యక్షుడు శివ వేణు గాదె చెన్నారావు మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్ రావు పింగళి శామ్యూల్ ఇమినేని ప్రసాదు దొడ్డ శ్రీనివాసరావు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో భూభారతిపై అవగాహన సదస్సు

**భూ భారతి ద్వారా రైతులకు మేలైన ప్రయోజనాలు**

**-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**దమ్మపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:**



ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ భూభారతి చట్టంపై ప్రతీ మండలంలో అవగాహన సదస్సు పెట్టి అవగాహన కల్పిస్తున్నటుకలెక్టర్ జితేష్‌వి పాటిల్ తెలిపారు. మే నెలలో కొన్ని మండలాలను ఎంపిక చేసుకొని ప్రతీ పంచాయతీలో కూడా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ప్రధాన ఉద్దేశ్యం మీరు సమస్యలపై మండల కేంద్రాలకు వెళ్ళకుండా అధికారులే మీ ఊరికి వస్తారన్నారు. ఏ సమస్య ఏ అధికారి ద్వారా పరిష్కారమౌతుందో వారి ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యం రైతుల యొక్క హక్కులకు భద్రత కల్పించడం, సత్వర పరిష్కారం చేయడమన్నారు. గతంలో ధరణిచట్టంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని అవి పునరావృతం కాకుండా ఉండేందుకు భూభారతి చట్టంను రూపొందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఎవరైతే రైతులు ఆన్‌లైన్‌లో గాని, రైతు పాస్‌పుస్తకాల్లో గాని వారు పేర్లు తప్పులు ఉన్నా, పేర్లు నమోదు కాని రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. మ్యూటేషన్ చేసేటప్పుడు భూములను ముందుగానే సర్వే చేస్తారని తెలిపారు. ఇలా ఈ భూభారతి పూర్తి సురక్షితంగా ఉంటుందన్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా అప్లికేషన్‌లు కూడా ఈ చట్టం సెక్షన్ 6 ద్వారా పరిష్కారం కానున్నాయని తెలిపారు. ప్రతీ గ్రామానికి ఒక పరిపాలన అధికారిని నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఒకప్పుడు రైతు భూములకు పహణీలు ఉండేవని ఇప్పుడు భూ భారతి ద్వారా ఆన్‌లైన్‌లో ఏమైనా తప్పుగా నమోదు చేసి ఉంటే దాన్ని అప్పీలు ద్వారా ఆర్‌డిఓ వద్దే సమస్య తీరుతుందని కోర్టు దాకా వెళ్ళే పని ఉండదని వివరించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో భూముల విషయానికి వస్తే భూభారతిలో స్పష్టమైన రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు.



అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ అధికార యంత్రాంగం జూన్ 2 నుండి గ్రామాల్లో పర్యటించి భూ సమస్యలు పరిష్కరించే దిశగా పనులు చేపడతారని అన్నారు. భూ భారతి ద్వారా రైతుల సమస్యలు త్వరగా పరిష్కారమౌతాయని ఆ విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా ఈ చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ భూభారతి రైతులకు ఎంతో సౌకర్యంగా, సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిటి కె వాణి, సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, ఎఎంసి చైర్మన్ వాసం వాణి, కక్కిరాల రమేష్, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, అత్తులూరి వెంకటరామారావు, రావు గంగాధర్‌రావు, కొయ్యల అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లర్ల చేతివాటదోపిడీ

**-కటింగ్ పేరుతో క్వింటాకు పది కేజీల పైచిలుకు కుచ్చు టోపీ**

**-అందిన కాడికి దోచుకుంటున్న ప్రయివేట్ వ్యాపారులు**

**-గగ్గోలు పెడుతున్న అన్నదాతలు**

**-పట్టించుకోని వ్యవసాయ శాఖ**

**-ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకోలు**

**కొణిజర్ల ఏప్రిల్ 28 ప్రభాత వార్త:**

దేశానికి అన్నం పెట్టే అన్నదాతల పొట్ట కూటి ప్రయాస ఫలితం నేడు వారు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లభించక అప్పుల కొలిమిలో పడి చస్తూ బ్రతుకుతూ కాలం వెళ్ళదీస్తున్న దుస్థితి ఉండగా.. నేడు అదే రైతన్నలు పండించిన ధన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి, కొనుగోలు చేసేలా చర్యలు తీసుకొని రైస్ మిల్లర్లకు కేటాయిస్తే.. అట్టి మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి , తాలు,తేమ,కటింగ్ పేరుతో ఒక్కో క్వింటాకు పది నుంచి 12 కేజీల వరకు తరుగు తీసి అన్నదాతలకు కుచ్చు టోపీ పెట్టి నిలువు దోపిడీ చేస్తున్నా సంబంధిత వ్యవసాయ శాఖ పట్టింపు కరువైందని, రైతులు తమ దాన్యాన్ని తప్పని పరిస్థితిలో ప్రయివేటు వ్యాపార దళారులకు అమ్ముకొని నష్టాల్లో కూరుకు పోతున్నామని కొణిజర్ల మండల రైతులు ఆవేదన చెందుతున్న తీరుపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం.. వివరాల్లోకి వెళ్తే.. రభీ సీజన్లో యాసంగి వరికి అనుకూల వాతావరణం కావడంతో కొణిజర్ల మండలంలో రైతులు సుమారు 5600 వేల ఎకరాల్లో ఆశాజానకంగా వరి సాగు చేయగా, వాతావరణం అనుకూలించి



అన్నదాత ఆశించిన మేర దిగుబడి వచ్చి ఆనందంతో ఉండగా, రైతులు పండించిన ధన్యానికి, ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి, తద్వారా వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో ఐకెపిల ద్వారా ఆయా క్లస్టర్ల పరిధిలో గల గ్రామాల్లో రైతులకు అందుబాటులో సుమారు 14 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి,వారి ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు ప్రభుత్వ హామీతో కేటాయించగా, ఇట్టి ప్రక్రియ ప్రారంభంలోనే ఎక్కడి కక్కడ రైస్ మిల్లర్లు కక్కుర్తి పడి ధాన్యంలో తాలు,తేమశాతం అధికంగా ఉందని, కటింగ్ అవుతున్నా యని చెప్పి చేతివాటం చూపిస్తూ ఒక్కొక్క క్వింటాకు సుమారు పది నుండి పన్నెండు కేజీల వరకు తరుగు తీసి రైతన్నలకు కుచ్చుటోపి పెట్టి నిలువు దోపిడీ చేస్తున్నారని, పొట్ట కూటి కోసం ఆరుగాలం రెక్కల కష్టంతో పంట పండించినా రైస్ మిల్లర్ల దుర్మార్గపు ఆలోచనతో దోపిడీ చేస్తున్నారని, తద్వారా రైతుల ఆశలు అడియాసలైనాయని ఆవేదన చెందుతూ, చేసేది లేక ప్రయివేటు వ్యాపార దళారీలకు తక్కువ రేటుకి అమ్ముకునే దుస్థితి కరువై నష్ట పోతున్నామని వాపోతున్నారు.ఇట్టి రైస్ మిల్లర్ల దోపిడీపై సంబంధిత వ్యవసాయ శాఖ నిర్లక్ష్య ధోరణితో దృష్టి సారించకపోవడంతో రైతులు శనివారం కొనిజర్ల మండల కేంద్రానికి భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు వచ్చిన స్థానిక జిల్లా కలెక్టర్ ముజమ్ముల్ ఖాన్, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లకు స్థానిక కొణిజర్ల మండల రైతులు రైస్ మిల్లర్లు కటింగ్ పేరుతో 10 నుండి 12 కేజీల వరకు తరుగుతీస్తున్నారని, ఆవేదనతో విన్నవించుకోగా, కలెక్టర్ రైస్ మిల్లర్ల యాజమాన్యంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని చెప్పగా నేటికీ ఆ యా రైస్ మిల్లర్ల చేతివాటం కొనసాగుతూనే ఉందని రైతుల అనుమానంతో ప్రయివేటు వ్యాపారులకు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారని తెలుపుతున్నారు. కాగా ఇట్టి సమస్యపై సంబందిత వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి దాన్యాన్ని ప్రభుత్వానికే అమ్ముకునేలా రైతులకు అవగాహన కల్పించడంతో పాటు రైస్ మిల్లర్ల చేతివాటదోపిడీపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం,సంబంధిత అధికారులు దృష్టి సారించి రైతులు నష్టపోకుండా తగు చర్యలు చేపట్టి న్యాయం చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

**-రైతులు దాన్యాన్ని ప్రభుత్వానికే అమ్ముకోవాలి...**

**-ఏవో బాలాజీ.**

మిల్లర్ల వ్యవహారంపై సంబందిత వ్యవసాయ అధికారి బాలాజీని వివరణ కోరగా కలెక్టర్ మిల్లర్ల యాజమాన్యంతో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టారని, రైతులవ్వరు అపోహలతో ప్రయివేటు వ్యాపారులకు అమ్ముకొని నష్టపోవద్దని,తమ దాన్యాన్ని ప్రభుత్వానికే అమ్ముకొవాలని,అధికారులు ధాన్యాన్ని అందుబాటులో గల కొణిజర్ల మండల కేంద్రం లో ఉన్న రాజు గారి మిల్లుకి కేటాయించినారని, ఇట్టి అవకాశాన్ని రైతులు వినియోగించు కోవాలని కోరి,తెలిపారు.

# పరీక్ష భయం పోగొట్టేందుకే నమూనా పరీక్షలు......!

**-మాగంటి ప్రసాద్ బాబు, రమేష్ బాబు....!**

**-విజయవంతమైన లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఎంసెట్ మోడల్ పరీక్ష**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలంవిద్యార్థులలో పోటీ పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు ముందస్తు మోడల్ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు, రమేష్ బాబులు అన్నారు. సోమవారం లిటిల్ ఫ్లవర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంసెట్ మోడల్ పరీక్ష పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎంసెట్ మోడల్ పరీక్షలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా మూడు దఫాలుగా ఈ మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పరీక్షకు విద్యార్థుల నుండి అపూర్వ స్పందన లభిస్తుందని 110 మంది విద్యార్థులు ఈ మోడల్ పరీక్షకు హాజరయ్యారని అన్నారు. విద్యార్థులు మానసిక ధైర్యంతో ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలకు హాజరు కావాలని తద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని ప్రసాద్ బాబు రమేష్ బాబులు విద్యార్థులకు సూచించారు. ఎంసెట్ కోచింగ్ లో అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే తయారుచేసిన ప్రశ్నాపత్రం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల గణితం అధ్యాపకులు ఎండి బషీర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# పిల్లలకు వాహనాలు ఎందుకు ఇస్తున్నారు..

- న్యాయస్థానంలో తల్లిదండ్రులు శిక్షలకు గురవుతారా..
- విద్యాలయాలకు సెలవులు నేపథ్యంలో నియంత్రణ..
- రోడ్డు ప్రమాదాల నిరోధించటానికి స్పెషల్ డ్రైవ్
- ల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరిక

క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 28 ప్రభాతవార్త :

నేరం పిల్లలది కాదు, వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులది, అతి గారాబం చేస్తే వాళ్ల జీవితాలను నాశనం చేసిన వారు అవుతారు, తల్లిదండ్రులు పిల్లలను ఎంతవరకు అదుపులో ఉంచుకోవాలో అంతవరకే ఉంటే మంచిది, నాకెందుకులే నా కొడుకే కదా, నా బిడ్డే కదా, మురిసిపోతూ ఉంటారు,ఇంటి ముందు ఉన్న ద్విచక్ర వాహనాలు తీసుకొని రోడ్డు మీదకు వెళ్లి చక్కర్ల కొడుతున్నారు, దానికి బాధ్యులు ఎవరు, మైనర్లకు ఎలాగూ వాహనాలు నడడానికి లైసెన్సు ఉండదు, రోడ్డమీద ఎలాంటి అనుమతి ధ్రువ పత్రాలు లేకుండా వస్తుంటారు, తల్లిదండ్రులకు తెలిసి తెలియకుండా వాహనాలు నడిపి ప్రమాదాలు



కొని తెచ్చుకుంటున్నారు, తెలిసి చేసిన తెలియక చేసిన ప్రమాదం జరిగితే నేరం నేరమే అవుతుంది ,తెలియక అమాయకత్వం వల్ల అనేకమంది రోడ్డు ప్రమాదంలో బారిన పడి మృత్యువాత పడుతున్నారు, కళ్ళముందే కన్న పిల్లలు ఇటీవల కాలంలో మృతి చెందిన సంఘటనలు సైతం చోటు చేసుకున్నాయి, ఈ నేపథ్యంలో జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు సోమవారం జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణ భాగంగా స్పెషల్ డ్రైవ్ మీద దృష్టి సారించారు, దీనికి సంబంధించిన సారాంశం వివరాలు విడుదలచేశారు, ఈ ఏడాది మూడు నెలల్లో 243 రోడ్డు ప్రమాదాలు జరిగి 84 మంది మృతి చెందారు, 686 మంది తీవ్రంగా గాయపడ్డారు, మైనర్లు ఎలాంటి వాహన లైసెన్సు లేకుండా హై స్పీడ్ బైకులు నడుపుతూ 31 మంది పట్టుబడ్డారు, ఈ వారంలో 266 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి, మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల తల్లిదండ్రులపై సైతం కేసులను నమోదు చేశారు, జిల్లాలో ఏడు రోజులలో యువత డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ మైనర్లతో పాటు వారి తల్లిదండ్రుల వాహనాలపై ఆయా పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేశారు, విద్యాలయాలకు సెలవులు ప్రకటించిన తరుణంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవడంలో అప్రమత్తంగా ఉండాల్సి ఉంది, మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వొద్దని ప్రజల్లో చైతన్యపరిచినప్పటికీ పిల్లలు చేసిన నిర్వాహకానికి తల్లిదండ్రులకు శిక్షలు జరిమానాలకుసైతం గురవుతున్నారు, ఒకవేళ మైనర్లు యాక్సిడెంట్ చేసి ఎదుటి వ్యక్తి మరణిస్తే అతడికి బైక్ ఇచ్చిన యజమానికి మూడేళ్ల జైలు శిక్ష జరిమానా తప్పదని హెచ్చరించారు, రాబోవు రోజుల్లో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే ఉపేక్షించే ప్రసక్తే లేదని లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వొద్దని యజమానులకు సూచించారు మైనర్లు బైకులు నడిపి దొరికితే న్యాయస్థానంలో శిక్ష జరిమానా తో పాటు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై సైతం కేసును నమోదు చేస్తామని తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు, లక్షల ఖర్చు పెట్టి కొనుగోలు చేస్తున్న వాహనాలు నడపడానికి అవసరమైన డ్రైవింగ్ లైసెన్స్ మాత్రం తీసుకోవడం లేదనడంలో ఎలాంటి సందేహం లేదు, హై స్పీడ్ తో బైకులు నడుపుతున్న వారిలో మైనర్లు అధికంగా ఉన్నారని ఉత్సాహంగా పరుగులు పెట్టే క్రమంలో ప్రమాదాల కారణమవుతున్న తరుణంలో ఇలాంటి విషయాల్లో పిల్లలకు మంచి చూడు చెప్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని కమిషనర్ సూచనలు చేశారు, ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న తరుణంలో ప్రత్యేక దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల వారీగా అధికారులు సిబ్బందిని అప్రమత్తంగా ఉంచామని ఈ ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని కమిషనర్ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో నగర ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్లు జిల్లెల్ల మాల మోహన్ బాబు, ఆర్ ఐ కొప్పుల సాంబశివరావు ఎస్సై వెంకన్న సిబ్బంది సైతం పాల్గొని రోడ్లమీద వెళుతున్న వాహనాలను తనిఖీలు చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి: అదనపు కలెక్టర్

- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు

ఖమ్మం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :

ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని అన్నారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామానికి చెందిన ఎం. వేంకటేశ్వర్లు, ఆచార్లగూడెం గ్రామ రెవెన్యూ నందు ఉన్న సాయిలక్ష్మి పారా బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీస్ నుంచి వస్తున్న కాలుష్యం వల్ల పంట నష్టం, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఆ రైస్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరం ముస్తాఫానగర్ కు చెందిన షేక్ సైదమ్మ తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. దాచాపురం గ్రామానికి చెందిన ఎం. రాజా ఇందిరమ్మ గృహ సమగ్ర సర్వేలో అక్రమాలు



జరిగాయని, అనర్హులకు ఇండ్ల కేటాయింపు చేసి అర్హులకు అన్యాయం జరిగిందని తెలుపుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరానికి చెందిన ఎస్.కే. షాకీరబి తనకు కుటుంబ పోషణ కోసం రాజీవ్ వికాసం పథకం క్రింద క్యాంటీన్ ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# నీట్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి
- 6 పరీక్షా కేంద్రాల్లో 2739 మంది విద్యార్థులకు ఏర్పాట్లు

ఖమ్మం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :

వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్షను జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసి నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్, అదనపు డిసిపి ప్రసాద రావు తో కలిసి, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మంజిల్లా పరిధిలో మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష రాసే 2739 మంది విద్యార్థుల కోసం 6 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించామని అన్నారు.పరీక్షకు ఒక రోజు ముందే పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా



తనిఖీ చేయాలని, ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు.మే 4న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 130 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వాలని, మధ్యాహ్నం 130 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని, 140 లోపు విద్యార్థులు డాక్యుమెంట్ వెరిఫికేషన్ (ఐడి కార్డు అలాటెడ్ సెంటర్) పూర్తి చేసుకుని పరీక్ష హాల్ కు చేరుకోవాలని సూచించారు. నీట్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నీట్ జిల్లా నోడల్ అధికారి నరేంద్ర కుమార్, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఎస్ఇ ట్రాన్స్కో శ్రీనివాసా చారి, తహశీల్దార్లు రవి కుమార్, రాంప్రసాద్, విల్సన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

ఖమ్మం, కల్చరల్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త:



ఖమ్మం లోని నిర్మల్ హృదయ పాఠశాల లో జన విజ్ఞాన వేదిక ,తెలంగాణ సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ కె మహేంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ శిక్షణాశిబిరంలో" దేశమును ప్రేమించుమన్నా ...."గేయాన్ని ప్రముఖ రచయిత ,కవి,గాయకులు రౌతు రవి విద్యార్థులకు నేర్పించారు. అనంతరం ప్రధాన కార్యదర్శి యాక్టివిటీ అయిన "మిరాకిల్ ఎక్స్పోజర్ "ను ఎస్వీఆర్ పురుషోత్తమరావు, అలవాల నాగేంద్రం ,పీ వీ అప్పారావు, వి మోహన్ నిర్వహించారు. దీనిలో గాజు పెంకుల పై నడవడం ,అరచేతిలో హారతి కర్పూరం ,నాలుక పై హారతి కర్పూరం వెలిగించి మింగడం, నాలుకలో త్రిశూలం గుచ్చుకోవడం, అరచేతిలో రంధ్రం మొదలైన అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అలాగే "రోజుకో పద్యం" లో భాగంగా ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద తెలుగు పద్యాన్ని నేర్పించారు. అనంతరం "గణితంలో గమ్మత్తులు" గురించి నరసింహారావు, శివన్నారాయణ వివరించారు. పాఠశాల యాజమాన్యం వారు హాజరైన వారందరికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఉదయం 8 గంటల నుంచి 11:30 గంటల వరకు జరిగింది . వారం రోజులపాటు ఇదే సమయంలో ప్రతిరోజు వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్వీ రెడ్డి ,టి. శివన్నారాయణ ,రాష్ట్ర కమిటీ సభ్యులు డి అరుణశ్రీ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి. మోహన్, కె రామారావు జిల్లా బాధ్యులు ఆర్ శ్రీరాములు, ఎన్ ఏసోబు ,పి.రామకృష్ణ ,టి రామకృష్ణ,అకడమిక్ కమిటీ కన్వీనర్ ఈ. వెంకటేశ్వర్లు ,డాన్ బాస్కో, పంజాల ఐలయ్య, తాత రాఘవయ్య, విజయలక్ష్మి, వీరనారాయణ, నాగేశ్వరరావు,టి పి ఎస్ కే బాధ్యులు విప్లవ కుమార్,వసుంధర, మల్లికా తదితరులు పాల్గొన్నారు.

# నాట్య మయూరి మీనాకు నాట్య గురు రత్న అవార్డు

ఖమ్మం కల్చరల్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త:



నాట్యగురు ఖమ్మం నాట్య మయూరి కుమారి మీనా కు నాట్య గురు రత్న అవార్డు లభించింది. ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భంగా సోమవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన భవనంలో ఈ అవార్డుల ప్రధానోత్సవం జరిగింది స్ఫూర్తి నేషనల్ డ్యాన్స్ ఫెస్ట్ 2025 , ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నాట్య గురువులకు ఈ అవార్డులకు ఎంపిక చేశారు. కుమారి మీనా నాట్య కళలలో ప్రతిభను కనపరుస్తూ మీనా నృత్యాలయ క్లాసికల్ డాన్స్ ఇనిస్టిట్యూట్ ఖమ్మంలో నిర్వహిస్తూ ఎంతోమంది చిన్నారులకు నాట్యం నేర్పారు ఆమె ప్రతిభను గుర్తించి నాట్య గురు రత్న అవార్డును అందించారు ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత కూచిపూడి నాట్యాచార్యులు డాక్టర్ పసుమర్తి శేషుబాబు సూర్యనారాయణ దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అవార్డును మీనా తీసుకున్నారు.

## ఆంగ్ల విద్యతో అనేక ప్రయోజనాలు

### - ప్రతిఒక్క విద్యార్థి స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### - మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్28 :**





ఆంగ్ల విద్యతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని, విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణను సద్వినియోగంచేసుకోవాలని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూలు నందు స్పోకెన్ ఇంగ్లీష్ ఉచితశిక్షణా తరగతులను ప్రారంభించి మాట్లాడారు. స్పోకెన్ ఇంగ్లీషుతో వృత్తిపరమైన అవకాశాలు, ఇంటర్వ్యూలలో ఇంగ్లీష్ సంభాషణ నైపుణ్యత ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ఏర్పాటుచేసిన స్పోకెన్ ఇంగ్లీష్ ఉచితశిక్షణా తరగతులను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఈజీఎస్ స్వరూపారాణి, ఆర్.కళ్యాణి, ఎం.కృష్ణబాబు, ఫ్యాకల్టీ రాజసింహ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ప్రభుత్వం ఆరుగ్యారంటీలు అమలుచేయాలి

### - సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్28 :**



కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరుగ్యారంటీలను అమలుచేయాలని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన సోమవారం సీపీఎం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ అనేకరకాల సంక్షేమ పథకాలు అమలుచేస్తామని ఊదరగొట్టి ఇప్పుడు ఏఒక్క సంక్షేమ పథకం అమలుచేయకపోవడం దారుణమన్నారు. ప్రజలు కొండంత ఆశతో ఉన్నప్పటికీ ఒక్క సంక్షేమ పథకం కూడా పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్రప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేక జ్వాలలు వినిపిస్తున్నాయన్నారు. మణుగూరు మండలంలో ఎంతోమంది నిరుపేదలకు ఇండ్ల స్థలాలు లేవని, పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని లేనిపక్షంలో తహశీల్దార్ కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తామన్నారు. అనంతరం మణుగూరు తహశీల్దార్ ఎం.ఇమ్మానియేల్. ఎంపీడీవో టి.శ్రీనివాసరావులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేపాకుల శ్రీనివాస్, సత్రపల్లి సాంబశివరావు, నెల్లూరు నాగేశ్వరరావు, కొడిశాల రాములు, నైనారపు నాగేశ్వరరావు, దామల్ల లెనిన్‌బాబు, పిట్టల నాగమణి, నర్సింహారావు, గౌరి, ఉత్తమ్, భీమయ్య, నాగేశ్వరరావు, సత్యవతి, రాజా, నర్సింహారావు, రమేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేగులగండిలో హెల్త్‌క్యాంప్

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్28 :**

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వలస ఆదివాసీ గ్రామం రేగులగండిలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంప్‌లో గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రాంప్రసాద్, కృష్ణ, లక్ష్మి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 28:**

కాశ్మీర్ పహల్గామ్ లో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ మణుగూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం జర్నలిస్టు లందరూ కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన 26 మంది ఆత్మ శాంతించుటకు కొవ్వొత్తులతో నివాళి అర్పించి మోన పాటించారు. ఈ సందర్భంగా మణుగూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిండిగ వెంకట్ , సెక్రటరీ మార్తి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాద దాడి ఒక నీచమైన చర్య అని మండిపడ్డారు. భారత దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉగ్రవాదులు జమ్ము కాశ్మీర్ లోని పహల్గంలో పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడం అమానుషమన్నారు. ఇలాంటి దాడులతో భారతీయ స్ఫూర్తిని చెదరగొట్టలేరన్నారు. ఇలాంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా మతోన్మాద ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి షాబీర్ పాషా, వంగూరి నాగేశ్వరరావు, వాసు, ప్రేమ్ కుమార్, లెనిన్, శ్రీను, పులిపాటి పాపారావు, శ్యామ్, సత్యనారాయణ, రాబిన్ కుమార్, కిరణ్, దాసరి వెంకట్, నరసింహ రావు, ప్రసాద్, ఉల్లి రామారావు, మురళి కృష్ణ, నక్క సురేష్ ప్రెస్ క్లబ్ మిత్రులు పాల్గొన్నారు.






## ఐక్య కాపుమిత్రుల సహాయం

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్28 :**



మణుగూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన మున్నూరుకాపు నిరుపేద కుటుంబానికి చెందిన గుణశ్రీ వివాహానికి మణుగూరు ఐక్య కాపు మిత్రులు, ఊటుకూరి సత్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో సోమవారం రూ.3వేలు, వివాహబట్టలను, ఇతర వివాహ సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరి జశ్వంత్‌శ్రీరాం, నవ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుచేయాలి

### - సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 28 :**



ప్రభుత్వం రైతుల వద్ద నుంచి నేరుగా ధాన్యం కొనుగోలుచేయాలని సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. ఆయన సోమవారం సీపీఐ నాయకులతో కలిసి మణుగూరు మండలం సమితిసింగారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వడ్లను సకాలంలో ప్రభుత్వం కొనుగోలుచేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దళారులు రైతులను దోచుకుంటున్నారని అన్నారు. సన్నవడ్లు కొగోలుచేస్తామన్న ప్రభుత్వం ఎందుకు కొనుగోలుచేయడంలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ధాన్యం కొనుగోళ్లపై దృష్టిసారించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్కే.సర్వర్, వై.సుధాకర్, పి.శ్రీలత, వెంకటేశ్వర్లు, నారాయణ, నర్సింహారావు, రాజబాబు, ఊమర్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు తహశీల్దార్‌గా ఇమ్మానియేల్

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్28 :**



మణుగూరు తహశీల్దార్‌గా ఎం.ఇమ్మానియేల్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. మణుగూరు తహశీల్దార్‌గా పనిచేసిన వి.రాఘవరెడ్డి ఆళ్లపల్లి తహశీల్దార్‌గా బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ ఇమ్మానియేల్‌ను పలు పార్టీల నాయకులు, రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు ఎక్సైజ్ ఆఫీస్‌లో వాహనాల వేలం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**

వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను మంగళవారం ఉదయం ఎక్సైజ్ కార్యాలయంలో వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. 2 ఆటోలు, 4 ద్విచక్ర వాహనాలు, ట్రాలీ వాహనం వేలంలో ఉండనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

## ముస్లింల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ




**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 28:**

జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ మణుగూరు మండల కేంద్రం లో ముస్లిం మిల్లత్ కమిటీ సోదరి,సోదరీమణులు సోమవారం సాయంత్రం కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ శాంతి ర్యాలీ సురక్ష బస్టాండ్ నుండి తెలంగాణ చౌరస్తా మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు చనిపోయిన వారికి నివాళులర్పించారు. ఉగ్రదాడులకు వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ గొంతెత్తి.. నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. దేశంలో ఉగ్రవాద చర్యలకు పాల్పడే వారిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం చాటుతుందని కులమతాలకు అతీతంగా ప్రజలంతా కలిసికట్టుగా ఉంటున్నామన్నారు. దేశంలో మతసామరస్యాన్ని చూసి ఓర్వలేక ఉగ్రమూకలు పాశావికంగా కాల్పులు జరపడం పిరికిపంద చర్య అన్నారు. ఇస్లాం అంటేనే శాంతి అని ఇస్లాంలో హింసకు తావు లేదన్నారు. ఎవరెన్ని కుట్రలు, దాడులు చేసిన దేశంలో మతసామరస్యాన్ని విడదీయ లేదన్నారు. ఇలాంటి ఘటనాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ శాంతి ర్యాలీలో... ముస్తఫా, నూరుద్దీన్, ఎక్సలెంట్ యూసఫ్, సిరాజ్, రఫీ ఉమర్, కుద్దూస్ ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సంగబత్తుల ఆశయ సాధనకు కృషి చేయాలి

**కూసుమంచి, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త) :**

సంగబత్తుల వెంకటరెడ్డి తన బాల్యదశ నుండే కమ్యూనిస్టు ఆశయాలకు, సిద్ధాంతాలకు కట్టుబడిన మహోన్నతమైన నేత అని సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండెపొంగు మల్లేష్, మండల కార్యదర్శి భూక్యా నరసింహ అన్నారు. వెంకటరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం కూసుమంచి మండలం , గైగోళ్ళపల్లి గ్రామంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రత్యర్థులు ఆయనను రాజకీయంగా ఎదుర్కొన లేక, భౌతిక దాడులు జరిపినా.. ఆస్తులు ధ్వంసంచేసినా, అక్రమ కేసులు బనాయించినా, జైలు జీవితం అనుభవించినా, ఎన్ని నిర్బంధాలు ఎదురైనా అనేక సంఘటనలు ఎదుర్కొని మొక్కవోని మానసిక ధైర్యంతో ఎదుర్కొని, తుదిశ్వాస వరకు ఎర్రజెండా నీడలో జీవించిన ఆదర్శ కమ్యూనిస్టు అని కొనియాడారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా, పేద గిరిజన, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనునిత్యం పోరాడారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు గుండెపొంగు మల్లేష్, మండల కార్యదర్శి భూక్యా నరసింహ, సహాయ కార్యదర్శి జిల్ల లింగయ్య, మండల సమితి సభ్యులు సంగబత్తుల ఉపేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పాండు రంగచారి, జిల్ల శంకర్, జిల్ల గురవయ్య, లాల్ సింగ్ తండా గ్రామ శాఖ కార్యదర్శి భూక్యా శ్రీకాంత్, గైగొళ్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి తేలు పిచ్చయ్య, నాయకులు శంకర్, ధరావత్ మల్సూర్, ఏఐకేఎస్ మండల కార్యదర్శి భూక్య ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సాజన్ పట్టణ వికలాంగుల సంఘం కమిటీ ఎన్నిక

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**



ఇల్లందులో సోమవారం సాజన్ ఇల్లందు మండల్ టౌన్ దివ్యాంగుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షుడిగా మహమ్మద్ ముజాహిద్, ఉపాధ్యక్షుడిగా మందన వెంకన్న , కార్యదర్శిగా రాజు, ప్రధాన కార్యదర్శిగా నర్సయ్య, సెక్రటరీగా కుంజా హైమావతిని ఎంచుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కొన్ని తీర్మానాలు కూడా చేయడం జరిగిందని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. యూడిఐడి కార్డ్స్ ఎలా ఇప్పించాలి వికలాంగ కాలనీ కోసం ఏ విధంగా కృషి చేయాలి అదేవిధంగా బస్సు ట్రైన్ పాస్ ఇప్పించటం, కొత్త పెన్షన్ సమస్యల పైన చర్చించడం జరిగిందన్నారు.

## ఉగ్రదాడులకు నిరసనగా స్కౌట్స్ అండ్ గైడ్స్ కొవ్వొత్తుల ర్యాలీ

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**



భారత్ స్కౌట్స్ గైడ్స్ ఇల్లందులో పెహల్గంలో జరిగిన మారణహోమానికి వ్యతిరేకంగా కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించటం జరిగింది. ర్యాలీలో భారత్ స్కౌట్స్ గైడ్స్ జిల్లా సెక్రటరీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ అమాయక మైన పర్యాటకులపై ఉగ్రవాదులదాడులు హెయమైన చర్య అని ప్రపంచ వ్యాప్తంగా వున్న టెర్రరిజాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో స్కౌట్ మాస్టర్ అజిత్, గైడ్స్ కెప్టెన్ శ్రీమతి జ్యోతి, మార్గదర్శిని హై స్కూల్ స్కౌట్స్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు ప్రారంభం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**



ఇల్లందు ఏరియా జి.యం. వి.కృష్ణయ్య ఆదేశాలతో సింగరేణి కాలరీస్ ఎయిడెడ్ హై స్కూల్ నందు ఫ్రీ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులను పాఠశాల కరస్పాండెంట్ జి సుధాకర్ సోమవారం ప్రారంభించారు. ఈ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్సెస్ ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు కొనసాగుతాయని అన్నారు. ఈ సందర్భంగా జి.సుధాకర్ మాట్లాడుతూ 7, 8, 9వ తరగతులతో ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటి రోజే 60 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం బి శ్రీనివాస్ రావు అడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జ్ బి శ్రీనివాస్, స్టాఫ్ మెంబర్స్ పాల్గొన్నారు.




# ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## గుండాల ఎస్సైగా సైదా రాహుఫ్ బాధ్యతల స్వీకరణ

**గుండాల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:**



గుండాల ఎస్సైగా సైదా రాహుఫ్ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వర్తించిన రాజమోళి కొత్తగూడెం బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలపై ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని కొనసాగిస్తామని అన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రజల సహకారంతో ముందుకు వెళ్తామని అన్నారు. అసాంఘిక కార్యక్రమాలను ఉపేక్షించేది లేదని అన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని లైసెన్స్, వాహన దృవపత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తప్పవని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, అధిక వేగంతో వాహనాలు నడిపి సర్కస్ ఫీట్లు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. గంజాయి, గుట్కా పై ఉక్కుపాదం మోపుతామని అన్నారు.

## గుర్తింపు సంఘంతో యాజమాన్యం సమావేశం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**



సోమవారం సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా లో జి.యం. కార్యాలయంలోవి ఏరియా యాజమాన్యం మరియు ఏరియా గుర్తిపు సంఘం ప్రతినిధుల మధ్య ఏరియా స్థాయి మంత్లీ సమావేశం ఏరియా జీఎం వి. కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లో భాగంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కే.సారయ్య డిప్యూటీ జనరల్ సెక్రెటరీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఇల్లందు ఏరియా లో పనిచేసే కార్మికులు వారి పని స్థలాలలో ఎదుర్కొనే పలు సమస్యలను,విన్నపాల గురించి గుర్తిపు సంఘం తరపున ఏరియా జి.యం. దృష్టి కి తీసుకువచ్చి సమస్యల పరిష్కార దిశకై చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఏరియా జి.యం. వి కృష్ణయ్య స్పందించి, సాధ్యమయ్యంత వరకు ప్రతి సమస్యను పరిష్కరించే విధం గా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రామస్వామి, పి.ఓ కే.ఓ.సి. గోవింద రావు, జే.కే ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.కృష్ణ మోహన్ రావు, ఏజియం ఐ ఈ డి గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, డీజియం పర్సనల్ జీవి మోహన్ రావు డీజియం. సివిల్ రవికుమార్ డిజియం. ఏరియా వర్క్ షాప్ నాగరాజు నాయక్ గుర్తింపు సంఘం తరపున, బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ఇతర నాయకులు ముస్తఫా, శ్రీనివాస్ రావు, రాజారం, అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని దివాళ తీయించిన కేసీఆర్ విమర్శలు చేయడం తగదు...

**- కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు కేసీఆర్కు కనిపించడం లేదు**

**- పాత్రికేయుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నేతలు**



**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

సిల్వర్ జూబ్లీ పేరుతో సభ నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాలా తీయించారని, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వాళ్ళ దుర్గాప్రసాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జావేద్ రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్ కామర్తపు మురళి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అన్నారు. టిఆర్ఎస్ బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన విమర్శలను నాయకులు కొట్టారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి గడీల పాలన అందించిన కేసీఆర్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు కేసీఆర్ కాళ్లకు కనిపించడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోట్లాదిమంది పేదలు ఉచితంగా విద్యుత్తు వినియోగించుకుంటున్నారని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటుగా రైతుల రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని వారు పేర్కొన్నారు. తన ప్రభుత్వ ఆయాంలో 10 ఏళ్లపాటు రైతు రుణమాఫీ చేయలేకపోయిన కేసీఆర్ తానేదో రైతులకు మేలు చేసినట్టు చెప్పుకోవడం తగదు అన్నారు. రైతు రుణమాఫీ తో పాటుగా రైతుబంధు కూడా ఎకరానికి 12,000 చొప్పున తమ ప్రభుత్వం ఇస్తుందని, వారు పేర్కొన్నారు. 10 ఏళ్ల పాటు నిరుద్యోగులు ఉద్యోగుల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూశారని కొన్ని నోటిఫికేషన్లు వేసి నప్పటికి తీరాలి కోర్టుల్లో నిలిచిపోవడం జరిగిందని వారు అన్నారు. ఇక గ్రూప్స్ కు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు హైదరాబాదులోనే సంవత్సరాలు తరబడి కోచింగ్ తీసుకునే ఎగ్జామ్స్ రాసినప్పటికీ పేపర్ లీకేజీలు వంటి అస్తవ్యస్తమైన విధానాలతో విద్యార్థుల జీవితాలతో కేసీఆర్ ప్రభుత్వం ఆటలాడిందని వారు ఆరోపించారు. అలాంటిది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా పరీక్షలన్నీ నిర్వహించి 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని వారు అన్నారు. పదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా వేయలేని కేసీఆర్ సభ ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శించడం పనిగా పెట్టుకున్నారని వారు అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక డీఎస్సీ నిర్వహించామని టీచర్ పోస్టుల భర్తీ తో పాటు యూనివర్సిటీల స్థాయిలో కూడా పోస్టుల భర్తీకి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వారు తెలియజేశారు. పదేళ్లపాటు పేదలకు ఇల్లు నిర్మించడంలో ఘోరంగా విఫలమైన కేసీఆర్ డబల్ బెడ్ రూమ్ లో పేరుతో ఇల్లు లేని పేదలను మోసం చేశారని వారు విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో మళ్లీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో పేదల్లో ఆత్మస్థైర్యం ఏర్పడుతోందని వారు అన్నారు. ఆర్థిక వ్యవస్థ గురించి ప్రస్తావించిన కేసీఆర్ తన హయాంలో ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేశారని ప్రజాధనంతో నిర్మించిన భారీ ప్రాజెక్టులు నాణ్యత ప్రమాణాలు లేక దెబ్బతిన్న చరిత్ర కేసీఆర్ హయాంలోనే చోటుచేసుకుందన్నారు . ప్రస్తుత ఆర్థిక మంత్రి డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంతో పాటు గతం కంటే పెరిగిన విద్యుత్తు అవసరాలను తీర్చేందుకు సమగ్రమైన ప్రణాళికతో ముందుకు అడుగులు వేస్తున్నారని వారు అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇచ్చి దేశంలోనే శభాష్ అనిపించుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కెసిఆర్ చేసిన విమర్శలను నమ్మరని వారు అన్నారు. కెసిఆర్ పాలనలో పోలీసు వ్యవస్థ ఎలా పని చేసిందో ప్రతిపక్షాల పట్ల ఆ ప్రభుత్వం ఎంత కఠినంగా వ్యవహరించిందో ప్రజలు చూశారని వారు అన్నారు. ఈ జిల్లా మాజి మంత్రి, జిల్లా బి ఆర్ ఎస్ అద్యక్షులు, మాజీ శాసన సభ సభ్యులు అనేక ప్రేలాపనలు పలుకుతున్నారని, వారు విమర్శలు మాని ప్రజాస్వామ్య యుతంగా పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మంచి సలహా సూచనలు ఇవ్వాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పి సి సి సభ్యులు, జిల్లా ఓబీసీ సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కంప్యూటర్స్, ప్రింటర్స్ సరఫరాకు టెండర్లు ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- మే 9 లోపు టెండర్ ఫారాలు దాఖలు చేయాలి**

**ఖమ్మం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :**

జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన కంప్యూటర్స్, ప్రింటర్స్ సరఫరా చేయుటకు ఆసక్తి గలవారు టెండర్లు దాఖలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు 39 డెస్క్ టాప్ కంప్యూటర్స్, 3 ల్యాప్ టాప్ లు, 4 ప్రింటర్స్, 2 ప్రొజెక్టర్స్, 1 జిరాక్స్ మిషన్ సరఫరా చేయుటకు టెండర్లను దాఖలు చేయాలని తెలిపారు. ఆసక్తిగల వారు ఈ.ఎం.డి. మూడు లక్షలు టెండర్ ఫారం తో సమర్పించాలని, 5 వేల రూపాయలు డిస్టిక్ ఈ గవర్నెన్స్ సొసైటీ పేరున డి.డి. రూపంలో చెల్లించి టెండర్ ఫారం పొంది, మే 9 లోపు టెండర్ ఫారం దాఖలు చేయాలని, మే 13న మధ్యాహ్నం 3 గంటలకు టెండర్లు ఓపెన్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## చెల్లని చెక్కు కేసులో 6 నెలలు జైలు శిక్ష

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:**

ఖమ్మం పట్టణం నకు చెందిన ఎం. రమేష్ కు చెల్లని చెక్కు కేసులో 6 నెలలు జైలు శిక్షతో పాటు నిందితుడు పిర్యాదికి నష్టపరిహారం క్రింద మూడు లక్షలు రూపాయలు ను చెల్లించాలని ఖమ్మం రెండవ అధనపు ప్రధమ శ్రేణి కోర్టు న్యాయాధికారి వై. బిందుప్రియా సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఖమ్మం పట్టణం న కుచెందిన పిర్యాది ఎం. శంకర రావు వద్ద నిందితుడు తన కుటుంబ అవసరాల నిమిత్తం 1111 2017 నాడు 3,00,000/ లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని అదే రోజు ప్రాంసరి నోటు వ్రాయించి ఇచ్చినాడు పిర్యాది తన బుణం తిరిగి చెల్లించమని నిందితుడిని ఒత్తిడి చేయగా462019 నాడు మూడు లక్షల రూపాయలకు చెక్కు జారి చేసినాడు . పిర్యాది తన బ్యాంక్ ఖాతాలో చెక్కు జమ చేయగా నిందితుని ఖాతా లో సరిపడ డబ్బులు లేకపోవడంతో చెక్కు తిరస్కరణ కు గురైనది. పిర్యాది తన న్యాయవాది అయిన రాజవరం నారాయణ స్వామి ద్వారా లీగల్ నోటిస్ జారీ చేసి కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయాది కారి నిందితుని పై నేరం ఋజువు కావడతో పైవిధంగా శిక్ష విదిస్తు తీర్పు చేపారు.

# దాన కిషోర్‌ని కలిసిన సలహా మండలి సభ్యులు యారం పిచ్చిరెడ్డి

**సారపాక, ప్రభాతవార్త :**

బూర్గంపాడు మండలం ఐటిసి పిఎస్పిడి ఐఎన్టియుసి యూనియన్ ప్రధాన కార్యదర్శి మరియు తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు యారం పిచ్చిరెడ్డి సోమవారం తెలంగాణ రాష్ట్ర కనీస వేతనల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్‌తో హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. అనంతరం జనక్ ప్రసాద్‌తో కలసి నూతనంగా కమిషనర్, లేబర్ డైరెక్టర్, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్, ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్‌గా నియమితులైన డానా కిషోర్ ఐఏఎస్‌ని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన సలహా మండలి సభ్యులు నరసింహా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రాజు ముదిరాజు పాల్గొన్నారు.






## నేడు నూతన బ్రిడ్జిలు ప్రారంభించనున్న మంత్రి తుమ్మల

**- పూసుకుంట గిరిజనుల కల నెరవేర్చిన మంత్రి తుమ్మల**

**దమ్మపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:**



మండంలోని మారుమూల కొండరెడ్ల గిరిజన గ్రామం అయిన పూసుకుంట వాసుల కల ఎట్టకేలకు నెరవేరుతుంది. 8ఏళ్ళ క్రితం వీటి నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు ప్రారంభం కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఆ ప్రాంతంలోని మూడు వాగులపై వంతెన నిర్మాణాలపై దృష్టిపెట్టి పనులు చేపట్టారు. అలా పూర్తి కాబడిన మూడు బ్రిడ్జిలను నేడు అనగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించనున్నారు. అత్యవసర సమయంలో కొండెరెడ్లు ఇబ్బంది పడకుండా ఈ బ్రిడ్జిలు వారికి ఎంతగానో ఉపయోగపడనున్నాయి.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:**




స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం మాదక ద్రవ్యాల నిర్మూలణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించి నాటిక రూపేనా వివిధ రంగాలలో విద్యార్థులు మాదక ద్రవ్యాల వలన కలిగే ఇబ్బందులను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి శ్రావణ్ కుమార్, ఎస్ఐ యయాతి రాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

**దమ్మపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సోమవారం దమ్మపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ క్రమంలో స్టేషన్ పరిశరాలను పరిశీలించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కోడిపందాలు, పేకాట, బెట్టింగ్‌లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అంతరాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచాలని, రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. సైబర్ నేరాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సిఐ నాగరాజు, దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.



# సకాలంలో పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలి

**- రెన్యువల్ అయితే మరింత రుణ సౌకర్యం**

**- మూడు శాతం వడ్డీ రాయితీని పొందండి**

**- సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్**



**కారేపల్లి ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**

సహకార పరపతి సంఘం ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు తీసుకున్న రైతులు తమ రుణాలను రెన్యువల్ చేసుకోవాలని సౌకర్యం పొందవచ్చని ప్రభుత్వం ఇచ్చు మూడు శాతం వడ్డీ రాయితీని పొందవచ్చు అని కారేపల్లి సహకార సంఘం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. కారేపల్లి లో సోమవారం మాట్లాడుతూ సహకార సంఘం పంట రుణాలకు ఏడు శాతం వడ్డీ అనగా 0.5 8 పైసల వడ్డీకి రైతులకు అందిస్తుందన్నారు ఇప్పటికే గత కాలంలో రెన్యువల్ చేసుకున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం 2022 23,2023 24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి మూడు శాతం వడ్డీ రాయితీని అన్ని బ్యాంకులు సహకార సంఘాలకు విడుదల చేసినట్లు తెలిపారు. రుణాలు తీసుకున్న రైతులు తమ రుణాలను రెన్యువల్ చేసుకోకపోవడం వల్ల అనేక రకాలుగా నష్టపోతున్నారని తెలిపారు ప్రభుత్వం కల్పించిన మూడు శాతం వడ్డీ రాయితీకి దూరమవుతున్నట్లు తెలిపారు. గడువు ముగిసిన రెన్యువల్ కానీ రుణాలపై 14 శాతం అనగా.1.17 పైసల వడ్డీతోపాటు అపరాధ వడ్డీ భారీన పడుతున్నారన్నారు. చట్టం ప్రకారం రుణ వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు పోతున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా ముందుగా రైతులకు నోటీసులు ఇవ్వడం తర్వాత బాకీలు చెల్లింపుకు ముందుకు రాని రైతులకు చట్టపరమైన చర్యలు చేపట్టడంతోపాటు ప్రత్యేక కోర్టుల ద్వారా నోటీసులు ఇచ్చి వారి ఆస్తులపై నియంత్రణ పొందటానికి చర్యలు చేపడతామన్నారు.సహకార సంఘం లో రుణాలు భూమి ని తనఖా (షూరిటీ)గా తీసుకోని రుణాలను అందిస్తుందన్నారు.. తనఖా (షూరిటీ)పై తీసుకున్న భూముల వివరాలను భూ భారతి (ధరణి)లో నమోదు చేయటం ద్వారా అట్టి భూమిని విక్రయించినా, + కొనుగోలు చేసినా చెల్లనేరదని రైతు సోదరులు గమనించాల్సి ఉంటుందన్నారు.. దానిని ధిక్కరించి భూములను కొనుగోలు చేసిన వారు అట్టి భూమిపై పూర్తి హక్కులు ఉండమన్నారు. భూములు కొనుగోలు చేసుకునే వారు తప్పని సరిగా భూ + భారతి(ధరణి)లో ఈసీ (ఎన్కంబరెన్స్ సర్టిఫికెట్) ను చూచుకోని దానిలో క్లియర్గా ఉంటేనే కొనుగోలు చేయాలని సూచిస్తున్నట్టు తెలిపారు. బకాయిదారులకు సంబంధించి సిబిల్ స్కోర్ సైతం పూర్తి పడి పోయి ప్రభుత్వ, సహకార ప్రయివేట్ బ్యాంకులలో సబ్సిడీ ఋణాలు ఇవ్వటానికి ముందుకురావు అనేది తెలుసుకోవాలని సూచించారు.తక్కువ వడ్డీకి పంట రుణాలు తీసుకున్న రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవడం తిరిగి గడువులోపు చెల్లించడం ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. సకాలంలో రుణాలు చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని రైతులను కోరారు.

# సంతోషాల సంబరంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**- పెద్ద మునగాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**




**కొణిజర్ల ఏప్రిల్ 28 ప్రభాతవార్త:**

మండల పరిధిలో గల పెద్ద మునగాల గ్రామంలో ఆదివారం సంతోషాల సంబరంలా జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో 1999 2000 సంవత్సరపు 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు అపూర్వమైన సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. మొదటిగా జడ్పీఎస్ఎస్ పెద్దమునగాల హైస్కూల్ నందు సరస్వతి దేవత విగ్రహానికి పూలమాలలు వేసి వందేమాతర గీతం ఆలపించడం జరిగింది అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల అమూల్యమైన సందేశాలు, ఉపాధ్యాయులను విద్యార్థినిన విద్యార్థులు శాలువాలతో సన్మాన కార్యక్రమం తదనంతరం తేనేటీ విందులతో విద్యార్థినీ విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకోవడం. ఆటపాటలతో సందడితో 25 సంవత్సరముల నాటి జ్ఞాపకాలను మరొక్కసారి గుర్తు చేసుకుంటూ ఆనంద ఉత్సవాలలో మునిగితేలారు. అదే విధంగా అదే తరగతికి బ్యాచ్ కి చెందిన మృతిచెందిన విద్యార్థినీ విద్యార్థులను గుర్తు చేసుకుంటూ వారికి సంతాప సానుభూతిని తెలియజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు వారి వారి అపూర్వ అనుభూతులను ఆనాటి విషయాలను గుర్తు చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు కుమారస్వామి , అమృతా దేవి, బండారుపల్లి వెంకటేశ్వర్లు, గాయత్రీ దేవి, జాఫర్, వెంకన్న, జయరాజు, ప్రస్తుత పెద్ద మునగాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బొడ్డు కృష్ణయ్య ఆనాటి అటెండర్ శేషయ్య, పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహనాలను అడ్డుకున్న సంస్కృతి బీఆర్ఎస్‌దే

**- తాతా మధుపై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు**

**తల్లాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**



బీఆర్ఎస్ పార్టీ ఆధివారం వరంగల్‌లో నిర్వహించిన సదస్సులో సత్తుపల్లి నియోజకవర్గం నుండి వాహనాలు వెళ్ళకుండా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి భర్త డాక్టర్ మట్టా దయానంద్ అడ్డుకున్నారని ఎమ్మెల్యే అయిన జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధుసూదన్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉండగా రాహుల్‌గాంధి సభకు ఆటంకాలు కలిగించిన చరిత్ర బీఆర్ఎస్‌కే ఉందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో వాహనాలు వెళ్ళకుండా ఏ ఒక్క వాహనాన్ని అయినా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. భవిష్యత్తులో ఇలాంటి వక్ర భాష్యాలు చెబితే ప్రజలు వినడానికి సిద్ధంగా లేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోవిందు శ్రీనివాసరావు, కటికి కిరణ్‌కుమార్, ఎర్రి కృష్ణమూర్తి, వారాల అజయ్, పొన్నం కృష్ణయ్య, భుక్యా అంజయ్య పాల్గొన్నారు.

## గులాబీ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపిన అంతోటి అచ్చయ్య

**కామేపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**



కామేపల్లి మండల పరిధిలోని గ్రామాల నుండి ఆదివారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భారీగా హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, వడియా ల కృష్ణారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు,సామ మోహన్ రెడ్డి, బట్టు శంకర్ నాయక్, మండల నాయకులు కన్నమా ల రాంబాబు,చిప్పలపల్లి శ్రీని వాసరావు,కొనకంచి శంకర్రావు, కన్నమాల వెంకటేశ్వర్లు,ఆదూ రి ప్రసాద్ సోమవారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణలో మరోసారి గర్జించేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశా రు.కెసిఆర్ సభ సక్సెస్ తో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొందని వారు తెలిపారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## కనకదర్గయ్యకు నివాళులు

**తల్లాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**



మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన పులి కృష్ణార్జునరావు తండ్రి కనకదర్గయ్య ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న బిజేపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, అధికార ప్రతినిధి వీరవల్లి రాజేష్ తదితరులు సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు, నాయకులు రాయల రమేష్, సాయి చందు, గొల్లమందల నరేష్, పులి వెంకటేశ్వర్లు, వేము అశోక్, బత్తుల బాలకృష్ణ, కొండ తదితరులున్నారు.

## 30న భూ భారతిపై అవగాహన సదస్సు

**- తహశీల్దార్ వి. సురేష్‌కుమార్ వెల్లడి**

**తల్లాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

ఈ నెల 30వ తేదీన స్థానిక ఆర్‌బి గార్డెన్‌లో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించడం కోసం పోర్టల్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తహశీల్దార్ వంకాయల సురేష్ కుమార్ వెల్లడించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ధరణికు బదులు ప్రస్తుత ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకువచ్చిందని, భూ భారతి చట్టంలో ప్రభుత్వం పొందుపరిచిన అంశాలను రైతులకు వివరించడం కోసం ఆర్‌బి గార్డెన్‌లో రైతులు సమావేశంలో పాల్గొని భూ భారతి చట్టంలో ఉన్న అంశాలను తెలుసుకోవడం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తహశీల్దార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కల్లూరు ఆర్డీఓ రాజేంద్రగౌడ్ పాల్గొంటారని కోరారు.

## వెంకట నర్సమ్మకు కాంగ్రెస్ నాయకుల నివాళులు

**తల్లాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో రెండు రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందిన కాంగ్రెస్ నాయకుడు గంటల వెంకటాచారి తల్లి వెంకట నర్సమ్మ చిత్రపటానికి పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. సోమవారం కుర్నవల్లిలో చారి ఇంటికి వెళ్ళి ఆమె చిత్రపటానికి నివాళులర్పించిన వారిలో గోపిశెట్టి వెంకటేశ్వర్లు, శీలం కోటారెడ్డి, ఎర్రి నరసింహారావు, దుండేటి కేశవరెడ్డి తదితరులు ఉన్నారు.



# ప్రతి మనిషిలో మానవత్వం, ఔదర్యం అనే కొన్ని విలువలు ఉండాలి

## - శిరీష (యుఎస్ఏ)

*కల్లూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:*

ప్రతి మనిషిలో మానవత్వం, ఔదర్యం అనే కొన్ని విలువలు ఉండాలని శిరీష (యుఎస్ఏ) అన్నారు. స్ఫూర్తి ఫౌండేషన్ కల్లూరు ఆఫీస్ నందు జరిగిన లబ్ధిదారుల పరిచయ కార్యక్రమంలోముఖ్య అతిధిగా శిరీష (యుఎస్ఏ), వారి తండ్రి శివప్రసాద్, గౌరవ అతిధిగా స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఉయ్యూరి శ్రీవ్యాల్ పాల్గొన్నారు. పరిచయ కార్యక్రమంలో శిరీష మాట్లాడుతూ మనం పుట్టుకతో ఏమి తీసుకు రాలేదు వెళ్ళేటప్పుడు ఏమి తీసుకుపోలేము, ఎంత సంపాదించినా తినగలిగినంత మాత్రమే తింటాము, మిగిలిన దాన్ని ఆకలితో ఉన్నవారికి పెట్టాలి, నా అభిప్రాయం ప్రకారం ఎంత సంపాదించాము అని కాదు సమాజానికి మనవంతు ఎం చేశాము అనేది ముఖ్యం అన్నారు. అతితక్కువ సమయంలో ఇంత మందికి సహాయం అందించటం చాలా గొప్ప విషయం అన్నారు. సహాయం చేయటం ఒక ఎత్తు, ఆ సహాయం ఆపదలో ఉన్నవారికి అందించటం చాలా ముఖ్యం, అలాంటి వారికి ఆర్థిక సహాయాన్ని అధించే విదంగా తోడ్పడిన వరకా రామారావుకి మా అభినందనలు తెలిపారు. అనంతరం స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ ఒక వేదిక, ఈ వేదిక ఉద్దేశ్యం సమాజంలో చదువుకునే టాలెంట్ ఉన్న వ్యక్తులు వారి ఆర్థిక పరిస్థితి వారి చదువుకు అడ్డంకి కాకూడదు, అలా ఎవరైతే ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారో వారికి మా స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థిక చేయూత అందిస్తుందన్నారు. ఈ 202425 సంవత్సరం దాదాపు 40 మందికి సహాయం అందించటం జరిగిందని, వచ్చే ఏడాది 2025 26 సంవత్సరానికి మెడిసిన్, ఐఐటి, ఎన్ఐటి, ఉన్నత చదువులు చదువుకునే మరో 100 మందికి ఆర్థిక సహాయం అందిస్తామని మా స్ఫూర్తి ఫౌండేషన్ తరుపున హామీ ఇస్తున్నాము అన్నారు. ఇంకో విషయం ఏంటంటే సహాయం



పొందిన వారు తిరిగి సమాజానికి మీరు కూడా మానవత్వంతో సేవ చేసే గుణం కలిగి ఉండాలి అని సూచించారు. మేము సహాయం చేయగలిగిన వారిమీ మాత్రమే, కానీ దాన్ని ముందుండి నడిపించే సేవా భావాలు కలిగివున్న వ్యక్తి వరకా రామారావు మాకు దొరికినందుకు చాలా ఆనందంగా ఉంది అన్నారు. లబ్ధిదారులు సహాయం అని వచ్చిన వెంటనే వారి ఆర్థిక పరిస్థితిని ఇంటికి వెళ్లి తెలుసుకొని మాకు కళ్ళకు కట్టినట్లుగ వారి సమాచారాన్ని మాకు అందించటం వలన ఇంతమందికి సహాయాన్ని అందించాము, ఇది కేవలం రామారావు, వాలంటీర్లు వలన మాత్రమే సాధ్యమైందని తెలిపారు. రానున్న కాలంలో కల్లూరును ఉద్యోగుల హబ్ గా తయారు చేయాలని శ్రీవ్యాల్, వరకా రామారావు లకి సూచించారు. దానికి మా సహాయ సహకారాలు మీకు ఎప్పుడు ఉంటాయని చెప్పారు. లబ్ధిదారులు ధాతల దాత్రుత్వానికి హర్షాన్ని వ్యక్తం చేస్తూ ధాతలకు కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, మేక రాజేష్, రామ్మోహన్, ఉబ్బన నాగరాజు, బివి లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం

## - సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్

*వేంసూర్,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:*

వేంసూర్ మండలంలోని కందుకూరు గ్రామంలో సోమవారం రోజు నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహనా సదస్సు లో కొత్త ఆర్ఓఆర్ 2025 తో భూ సమస్యలు వేగంగా పరిష్కారం అవుతాయని సత్తుపల్లి ఎమ్మెల్యే డా మట్టా రాగమయి అన్నారు, కందుకూరులోని సాయి సింధు ఫంక్షన్ హాల్లో జరిగిన భూ భారతి (భూమి హక్కుల) చట్టం 2025 పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ గత ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో ఎవరిని సంప్రదించకుండా ధరణి చట్టం ప్రవేశపెట్టి చాలా మంది రైతులను కష్టాల పాలు చేసిందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం డిప్యూటీ సీఎం,వ్యవసాయ,రెవెన్యూ శాఖల మంత్రివర్యులు,నిపుణులు,రైతులు,మేధావులతో చర్చించి నూతన చట్టం తీసుకొని వచ్చారని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం ప్రజలు కోర్టులో పోరాడాలంటే అవసరమైన ఉచిత న్యాయ సలహా కూడా ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు.భూ భారతి చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ న్యాయబద్ధంగా జరుగుతుందని అన్నారు.భూ హక్కుల రికార్డులపై అధికారులు ఇచ్చిన ఆర్డర్ పై అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ డివిజన్ అధికారి,జిల్లా కలెక్టర్ వద్ద అప్పీలు చేసుకునే అవకాశం ఉందని,గతంలో సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని అన్నారు.ప్రతి సమస్యపై క్షుణ్ణంగా చర్చించి వాటికి పరిష్కార మార్గాలు పొందుపర్చి భూ భారతి చట్టం



ప్రవేశపెట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్ గౌడ్ భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి,వారి సందేహాలను నివృత్తి చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భూ భారతి చట్టం ద్వారా పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం, వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యుటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యుటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు.భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు.భూముల విస్తీర్ణం మార్పులు,చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు.భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు.పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు, వేంసూరు తహసీల్దార్ బాబ్జి ప్రసాద్,ఎంపీఓ రామ్మోహన్ రావు,ఏపీఎం అలివేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి,కాసర్ల చంద్రశేఖర్ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ,సిపిఐ సత్తుపల్లి మహిళా మండలి డివిజన్ కన్వీనర్ షేక్.రంజాన్ బి,ఏఎంసి వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్పా రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవ రెడ్డి, అధికారులు,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనానికి నిప్పు

## - మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

*తల్లాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త*

తల్లాడ గ్రామ పంచాయితీ పరిధిలోని పల్లె ప్రకృతి వనంలో మంటలకు గడ్డి కాలిపోయింది. ప్రకృతివనంలోని గడ్డికి సమీపంలోని పొలం యజమాని తన పొలంలో చెత్తకు నిప్పంటించగా పల్లె ప్రకృతి వనంకు తాకడంతో విషయాన్ని వైరా అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది విషయం తెలుసుకున్న పంచాయితీ కార్యదర్శి కృష్ణారావు సిబ్బందిని తీసుకువెళ్ళి చర్యలు చేపట్టడంతో పది పదిహేను చెట్లకు నిప్పంటుకోగా కింద గడ్డి మాత్రం మంటలకు ఆహుతైంది. పంచాయితీకి మాత్రం స్వల్పంగా నష్టం జరగడంతో అధికారులు ఊపిరి



పీల్చుకున్నారు. ఈ విషయంపై కార్యదర్శి కృష్ణారావును వివరణ కోరగా పల్లె ప్రకృతి వనంలో రాలిన ఆకులకు నిప్పంటుకోవడంతో అగ్నిమాపక దళం వచ్చి మంటలను ఆర్పిందని, ఎలాంటి నష్టం వాటిల్లలేదని తెలిపారు.




# వేతనాలు పెంచే ప్రభుత్వ హామీని అమలు పరచాలి

## - కలెక్టర్‌కు వినతి

*కల్లూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:*



కల్లూరు మండలం ఐకెపి వివో ఏలు 10000 వేతనం ఇచ్చేందుకు ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని అట్టి హామీని అమలు పరచాలని పెండింగ్ లో ఉన్న వేతనాలను ఖాతాలలో జమ చేయాలని, ఐకెపి సిబ్బంది వేధింపులు ఆపాలని, గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని, వేతనాలను వివోఏల వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని, నాణ్యమైన ట్యాబ్ లను అందించాలని, బలవంతపు రుణాలను అంటగట్టే విధానాన్ని ఆపాలని, ఆర్ జి బి సభ్యుల వివరాలకు సమయాన్ని ఇవ్వాలని, తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లో శ్రీజకు వినతి పత్రాన్నిసోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కల్లూరు మండలం వివోఏలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సీతామహాలక్ష్మి, ఉపాధ్యక్షులు వేము రాంబాబు, జిల్లా ఐకెపి వివో ఏల కన్వీనర్ వేము నాగమణి, నాయకులు కుమారి, కృష్ణ కుమారి, లలిత, ఫాతిమా, నీలవేణి, జ్యోతి , షహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాలు ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసిన కేసీఆర్

## - ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనటం హాస్యాస్పదం

*కల్లూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:*



పది సంవత్సరాలు ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసిన కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనటం హాస్యాస్పదం గా ఉందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , ఏఎంసీ చైర్మన్ భాగం నిరజా చౌదరి, ఏనుగు సత్యంబాబు, లక్కినేని కృష్ణ లు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ శాఖలను ఇష్టానుసారంగా వాడుకొని తెలంగాణ వనరులను కొల్లగొట్టిన కేసీఆర్ నేడు నీతి వాక్యాలు వల్లించడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు అన్నారు. కమిషన్లకు బ్రాండ్ అంబాసిడర్ కెసిఆర్ కుటుంబం బీఆర్ఎస్ పార్టీ అన్నారు. కమిషన్ కాళేశ్వరం, కమిషన్ కాకతీయ, కమిషన్ భగీరథ.. ఇవన్నీ గత బిఆర్ఎస్ పాలనలో జరిగిన ఈ పాపాల ఫలితమే గత ఎన్నికల ఫలితం అన్నది కెసిఆర్ గుర్తుంచుకోవాలి అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం అన్న పదాన్ని అపహాస్యం చేసింది సాక్షాత్తు గత బిఆర్ఎస్ కెసిఆర్ పాలన అన్నారు. గ్రామం నుంచి నగరం వరకు పోలీస్ శాఖను ఇష్టానుసారంగా వాడుకొని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించిన ఘనత కెసిఆర్ దే అన్నారు. గ్రామాల సర్పంచ్ లతో పనులు చేయించి ఏడాదిన్నర బిల్లులు చెల్లించకుండా అనేకమంది సర్పంచ్ ల ఆత్మహత్యలకు కారణమైంది ఎవరన్నది తెలంగాణ ప్రజలకు తెలియదా అన్నారు. స్వయానా గత కేసిఆర్ పాలనలోనే ఓ సర్పంచ్ బిల్లుల కోసం ఆత్మహత్య చేసుకుంటూ మాట్లాడిన మాటలే రుజువు అన్నారు. ఈ కార్యక్రమం లో దేవరపల్లి వెంకటేశ్వరరావు, తురాబ్ అలీ, జిల్లెల్ల కృష్ణారెడ్డి, నల్లగట్ల పుల్లయ్య, పెద్ద బోయిన శ్రీనివాసరావు, పాప బత్తిని నగేష్, ఆలకుంట నర్సింహారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# డిసిఎంఎస్ కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ధర్నా, ఆంధోళన

**-వ్యవసాయ మార్కెట్ గేట్లకు తాళ్ళాలు వేసిన రైతులు**

**నేలకొండపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్తః**

నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు సోమవారం రైతులు ధర్నా ఆంధోళన నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ గేట్లకు వారు తాళ్ళాలు వేసి నినాధాలు చేస్తూ ఆంధోళన జరిపారు. స్దానిక వ్యవసాయ మార్కెట్ యార్డు నందు డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంకు ధాన్యం తీసుకువచ్చి 20 రోజులు అవుతున్నా కొనుగోళ్ళు చేయడం లేదని వారు ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేసారు. అకాల వర్షాలు వస్తుండటంతో ధాన్యం తడుస్తుందని రైతులు ఆంధోళన వ్యక్తం చేసారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో సరైన టార్పాలిన్ పట్టాలు అందుబాటులో లేవని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. కాటాలు వేసిన ధాన్యం సైతం మిల్లులకు తరలించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేసి మిల్లులకు తరలించాలని వారు డిమాండ్ చేసారు. వ్యవసాయ మార్కెట్ ముందు



ఆంధోళన చేస్తున్న రైతులను నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, మండల ఏవో ఎం.రాధ వెళ్ళి రైతుల సమస్యను పరిష్కరిస్తామని చెపి ఆంధోళనను విరమింప చేసారు. ఈ ధర్నా ఆంధోళనా కార్యక్రమంలో రైతులు మన్నె కోటేశ్వరరావు, కొమ్మురాజు సోమశేఖర్, మన్నె శ్రీనివాసరావు, గడ్డం లక్ష్మయ్య, కాశబోయిన అయోధ్య, గోవిందు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోళ్ళలో మిల్లర్‌లు అలసత్వం వద్దు

**-ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**

**నేలకొండపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్తః**



ధాన్యం కొనుగోళ్ళలో మిల్లర్‌లు అలసత్వం వహించవద్దని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణ లోని రైతు వేదిక నందు ధాన్యం కొనుగోళ్ళ విషయమై మిల్లర్‌లు, అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోళ్ళ విషయంలో మిల్లర్‌లు భాగస్వాములై సహకరించాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్ళకు సంభందించి పలు మిల్లుల యాజమాన్యాలకు టార్గెట్‌ను అధికారులు నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపిడివో యం.యర్రయ్య, మండల ఏవో ఎం.రాధ యాజమానులు పాల్గొన్నారు.

# మత్తు వద్దు...ఆరోగ్యం ముద్దు..

**- ప్రభుత్వ ఉపాధ్యాయుడి వినూత్న ప్రచారం**

**- మత్తు పదార్ధాలకు యువత దూరంగా ఉండాలి**

**- కూసుమంచి సంతలో అవగాహన**

**కూసుమంచి, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త) :**



మత్తు పదార్ధాలకు యువత దూరంగా ఉండాలంటూ ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు అందరికీ వినూత్న రూపంలో అవగాహన కల్పిస్తున్నారు. పాఠశాలలకు సెలవు రోజున జన సమూహం ఉండే ప్రాంతాలకు వెళ్లి మత్తుతో కలిగే నష్టాలను వివరిస్తూ అందరిలో ఆలోచనను రేకెత్తిస్తున్నారు. మద్దిరాల మండలం, గోరంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాచకొండ ప్రభాకర్ తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. డ్రగ్స్ నిర్మూలనకు తన వంతు బాధ్యతగా సోమవారం కూసుమంచి మండల కేంద్రంలోని వారాంతపు సంతలో ప్రజలకు మద్యపానం, ధూమపానం, గంజాయి వంటి మత్తు



పదార్ధాలు తాగువద్దని, ఆరోగ్యానికి హానికరం అంటూ వివరించారు. మద్యం వద్దు.. ఆరోగ్యం ముద్దు..అంటూ కరపత్రాలు పంచి పెడుతూ అవగాహన కల్పించారు. మత్తుకు బానిసై యువత జీవితాలను ఆగం చేసుకోవద్దని, అలవాట్లు అదుపులో ఉంటేనే జీవితం అదుపులో ఉంటుందని పేర్కొన్నారు. తన స్నేహితుడు మద్యానికి బానిసై అనారోగ్యంతో మరణించాడని దీంతో మనస్థాపానికి గురై ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. ఇలాంటి దుస్థితి ఇంకెవరికి రావద్దని సదుద్దేశంతో ప్రతిరోజు విచిత్ర వేషధారణతో ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మత్తు బారిన పడి, సమాజంలో యువత డ్రగ్స్ గంజాయి మద్యానికి బానిసలుగా మారి సంఘ విద్రోహ శక్తులుగా తయారవుతూ తమ తల్లి తండ్రులను బాధపెడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కొరకు తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయన చేస్తున్న ప్రచారం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం

**- తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, తఫజ్జుల్ హుస్సేన్‌లు వెల్లడి**

**నేలకొండపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, తఫజ్జుల్ హుస్సేన్ లు తెలిపారు. ఆదివారం అనాసాగరం, మండ్రాజుపల్లి, చందాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి,



ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు.హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా అనాసాగరం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 86, మండ్రాజుపల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 42 దరఖాస్తులు, చందాపురం గ్రామ రెవెన్యూ సదస్సులో 24 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఆర్ఐలు అల్లం రవి కుమార్, ఆలస్యం మధుసూదన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ నిర్మించాలని గ్రీవెన్స్ లో వినతి

**కూసుమంచి, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండలకేంద్రంలో బస్టాండ్ నిర్మించాలని సోమవారం నిర్వహించే ప్రజావాణిలో బీజేపీ నాయకులు తహసీల్దార్ కరుణ శ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో బస్టాండ్ లేక పోవడం వల్ల ప్రయాణీకులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బస్టాండ్ లేకపోవడంవల్ల ప్రయాణీకులు రోడ్ల వెంబడి, షాపులలో తలదాచుకోవాల్సి వస్తుందని తెలిపారు. అసలే వేసవి కాలం కావడంతో భగభగ మండే ఎండలకు బస్సులకోసం నిలబడాల్సి వస్తుందని, తక్షణమే బస్టాండ్ నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని కోరారు. బస్టాండ్ నిర్మాణానికి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఉన్నారని, హామీని నెరవేర్చాలని కోరారు. ప్రభుత్వం బస్ షెల్టర్ నిర్మించకుంటే అధికారులు స్థలం చూపిస్తే తామే దాతల సహకారంతో బస్ షెల్టర్ నిర్మించేందుకు వెనకాడబోమన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వద్దెంపూడి నరేష్, బద్దం వెంకటరెడ్డి, పిట్టల వేణు, షేక్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# 100కేవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు


**నేలకొండపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్తః**

విద్యుత్‌శాఖ సిఎండి ఆదేశాల మేరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా సోమవారం నేలకొండపల్లి లోని ఎసీ కాలనీ వద్ద 100కేవి డిటిఆర్ విద్యుత్ ట్రాన్ ఫార్మర్‌ను అదనంగా విద్యుత్ అధికారులు ఏర్పాటు చేసారు. విద్యుత్ ఓవర్ లోడ్‌ను నివారించేందుకు గాను ఈ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వారు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏడిఇ కోక్యానాయక్,



నేలకొండపల్లి మండల విద్యుత్ ఏఇ కే.రామారావు, ఎస్ఎల్ఐ రమేష్, ఎల్ఐ సత్యనారాయణరెడ్డి, విద్యుత్ సిబ్బంది బాణాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆగని అక్రమ రవాణా



**-ఎస్పీ నిబంధనలు గాలికి వదిలేసిన భద్రాద్రి చెక్‌పోస్టు**
**-ఎత్తులకు పైఎత్తుల్లో స్మగ్లర్లే హీరోలా ..?**
**-పోలీసు వైఫల్యాలకు ఇంటి దొంగలే కారణమా ?**
**-స్మగ్లర్లకు స్వర్గద్వారం ... గోదావరి పరివాహక ప్రాంతం**
**-కాసులు కురిపిస్తున్న చెక్‌పోస్టు**
**-నామమాత్రపు నిఘా నేత్రాలు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం బ్రిడ్జి ప్రారంభం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు నిత్యం ఏదో ఒక అక్రమ రవాణాలకు, అక్రమ వసూళ్ళకు, అవినీతి ఆరోపణలకు నిలయంగా మారింది. మూడు రాష్ట్రాలకు తెలంగాణ సరిహద్దు ప్రాంతం అయిన భద్రాచలం గంజాయి, ఇసుక, గోవుల తరలింపుకు, అక్రమ కలప రవాణాకు కేంద్ర బిందువుగా మారింది. యావత్ భారతదేశం నలుమూలలకు భద్రాచలం మీదుగా గంజాయి సరఫరా జరుగుతుందంటే అతిశయోక్తి కాదు. ఇంతటి అక్రమ వ్యాపారాలకు కేంద్ర బిందువుగా ఉన్న భద్రాచలం చెక్‌పోస్టుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని మత్తు రహిత రాష్ట్రంగా మారుస్తానని, గంజాయిని సమూలంగా నిర్మూలిస్తానని, గంజాయి వ్యాపారులను ఉక్కుపాదంతో తొక్కేస్తానని ప్రకటించారు. ఇందులో భాగంగా గత సంవత్సరం జిల్లా ఎస్పీ భద్రాచలం చెక్‌పోస్టును పటిష్ఠం చేస్తూ ప్రతి 8 గంటలకు ఒక షిఫ్ట్‌వారీగా రోజులో మూడు షిఫ్ట్‌లలో డ్యూటీ చేసే విధంగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని ప్రతి పోలీసు స్టేషన్ నుంచి ఒక ఎస్సై, ఒక ఏఎస్సై, ఒక హెడ్‌కానిస్టేబుల్, ఒక సివిల్ కానిస్టేబుల్, నలుగురు స్పెషల్ బెటాలియన్ పోలీసులతో కలిపి 8 మందిని ఒక టీంగా ఏర్పాటు చేసి ప్రతి రోజు మూడు టీంలు షిఫ్ట్‌ల వారీగా పకడ్భందీగా ప్రతి వాహనం క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించడం జరిగింది. ఇట్టి బృందాలను భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో భద్రాచలం ఏఎస్పీ పర్యవేక్షణలో పనిచేస్తాయి. ఈ బృందాలు ఏర్పాటు చేసిన కొద్ది కాలం విధులు పకడ్భందీగా నిర్వహిస్తూ అనేకమందిని గంజాయి, గోవుల, ఇసుక స్మగ్లర్లను పకడ్భందీగా పట్టుకుని కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరిగింది. కానీ ఇటీవల కాలంలో తనిఖీ బృందాల పనితీరులో మార్పు వచ్చిందో ..? లేక ఇంటి దొంగల సమాచార వ్యవస్థ బలపడిందో ..? లేక స్మగ్లర్లే పోలీసుల వ్యూహాలను అధిగమనించి పైచెయ్యి సాధిస్తున్నారో తెలియదు కానీ యదేశ్చగా అక్రమ రవాణా కొనసాగుతున్నది. దీనిని బట్టి రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం నీరుగారడమే కాకుండా ఇటు జిల్లా ఎస్పీ ఆదేశాలు సైతం బేఖతర్ చేస్తున్నట్లు ఉందని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

**-ఆగని అక్రమ రవాణా**

భద్రాచలం చెక్‌పోస్టు కేంద్రంగా పోలీసు విభాగం పకడ్భందీగా తనిఖీలు చేపట్టిన అక్రమ రవాణా దారులు ఇటు గోవులను, అటు గంజాయిని యద్ధేశ్చగా తరలిస్తున్నారు. ఉదాహరణకు ఈ నెల 12వ తారీఖు ఒక కంటైనర్‌లో 30 గోవులను సినీపక్కీలో చెక్‌పోస్టు మీదుగా తరలించడం జరిగింది. అట్టి గోవులను నమ్మదగిన సమాచారం మేరకు బూర్గంపహాడ్ పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. మరో కోణంలో ఇట్టి ఎక్సైజ్ అధికారులను, అటు పోలీసు అధికారులను, ఫారెస్టు అధికారులను బురిడి కొట్టిస్తూ గంజాయి స్మగర్లు 27వ తారీఖు ఆదివారం ఏకంగా 30 కేజీల గంజాయిని చెక్‌పోస్టు దాటించారు. దీనిని కూడా నమ్మదగిన సమాచారం మేరకు హైద్రాబాద్ ఎస్పీఎఫ్ ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో పట్టుకుని కేసు నమోదు చేశారు. ఒక రోజులో ముగ్గురు ఎస్సైలు, ముగ్గురు ఏఎస్సైలు, ముగ్గురు హెడ్‌కానిస్టేబుల్స్, ముగ్గురు సివిల్, 12 మంది స్పెషల్ బెటాలియన్ ఒక పక్కన, మరో పక్క ఎక్సైజ్ శాఖ అధికారులు, ఫారెస్టు సిబ్బంది తనిఖీలు నిర్వహించినా స్మగ్లర్లు యద్దేశ్చగా ఇంత భారీ స్థాయిలో అక్రమ రవాణా నిర్వహిస్తున్నారంటే ఇది సొంత శాఖల సిబ్బంది సహకారం లేకుండా ఎట్టి పరిస్థితుల్లో సాధ్యం కాదని ఇంటి దొంగని ఈశ్వరుడు అయినా పట్టికోలేదన్న చందంగా ఈ శాఖల తీరు తయారైందని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఏది ఏమైనా అక్రమ రవాణాకు భద్రాచలం చెక్‌పోస్టు కేంద్ర బిందువు అనడంలో అతిశయోక్తి లేదు.

**-స్మగ్లర్లకు స్వర్గద్వారం ... గోదావరి పరివాహక ప్రాంతం**

రాష్ట్ర ప్రభుత్వ కఠిన ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ సూచనల మేరకు అంతర్జాతీయ చెక్‌పోస్టులలో తనిఖీలు ముమ్మరం చేయడంతో స్మగ్లర్లు గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని అక్రమ రవాణాకు అనువుగా ఎంచుకున్నట్లు సమాచారం. గోదావరి నది నీటిమట్టం తగ్గడంతో అనేక చోట్ల భద్రాద్రి వైపు నుంచి అవతలి వైపుకు కాలిబాటలు ఏర్పాడ్డాయి. వీటిని ఆసరాగా చేసుకుని గంజాయి, టేకు కలప స్మగ్లర్లు పోలీసుల ఎత్తులకు పైఎత్తులు వేస్తూ ఒక వైపు ఆంధ్ర ప్రాంతం అయిన నెల్లిపాక మొదలుకొని భద్రాచలం శివారు వరకు, మరోవైపు ఎటపాకను మొదలుకుని కన్నాయిగూడెం వరకు అనేకచోట్ల అడ్డాలను ఏర్పరుచుకుని అవతలి ఒడ్డునకు తరలిస్తున్నారు. అంతేకాకుండా మరికొంతమంది వెంకటాపురం నుంచి ఏటూరునాగారం మీదుగా హైద్రాబాద్ తరలిస్తున్నారు. ఈ విధంగా గంజాయి నిత్యం అక్రమ మార్గాల్లో తరలి వెళ్తూనే ఉంది. మరికొంతమంది స్మగ్లర్లు పోలీసు శాఖలోని వారికున్న పరిచయాలతో ఎప్పటికప్పుడు సమాచారాలు తెలుసుకుంటూ వారి అండదండలతో చెక్‌పోస్టు మీదుగా తరలి వెళ్తూనే ఉన్నాయి. ఈ విధంగా స్మగ్లర్లకు గోదావరి పరివాహక ప్రాంతం స్వర్గద్వారంగా మారిందనడంలో ఎటువంటి సందేహం లేదు.

**-కాసులు కురిపిస్తున్న చెక్‌పోస్టు**

ఆది నుంచి నేటి వరకు భద్రాచలం చెక్‌పోస్టులలో పనిచేసే అధికారులకు అక్రమ రవాణాదారుల నుంచి కాసులు కురిపిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. ఫారెస్టు చెక్‌పోస్టులో ఈ అక్రమ వసూళ్ళు బహిరంగంగానే జరుగుతుంటాయి. ఒక జామాయిల్ కర్రల ట్రాక్టర్ మొదలుకుని, లారీల వరకు ఒక్కొక్కవాహనంకు ఒక్కొక్క రేటును నిర్ధారించి వసూలు చేస్తుంటారు. అదేవిధంగా ఇసుక వాహనాల నుంచి పర్మిట్ ఉన్న వాహనానికి ఒక రేటు, పర్మిట్ లేని వాహనానికి ఒక రేటు చొప్పున వసూలు చేస్తూనే ఉన్నారన్న విషయం జగమెరిగిన సత్యం. ఇక పోలీసు అధికారులు విషయానికి వస్తే గతంలో అనేకమంది అనేక ఆధారాలతో సహా పట్టుబడిన సంగతి విధితమే. విచిత్రం ఏమిటంటే ఈ బ్రిడ్జి సెంటర్‌లో అత్యాధునికమైన నిఘా నేత్రాలను ఏర్పాటు చేసి వీటిని భద్రాచలం టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని కంట్రోల్ రూంకు అనుసంధానం చేయడం జరిగింది. వీటిని పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా సిబ్బందిని కూడా కేటాయించడం జరిగింది. కానీ ఏనాడు ఇక్కడ జరుగుతున్న అవినీతి తతంగాన్ని ఈ నిఘా నేత్రాలు కనిపెట్టిన దాఖలాలు కనిపించలేదని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆ నిఘా నేత్రాల పనితీరు నామమాత్రమేనని, అవే కనుక పకడ్భందీగా పర్యవేక్షణ నిర్వహిస్తే అక్రమ రవాణాలకు అడ్డుకట్ట ఎప్పుడో పడేదని పలువురు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా ఇటీవల భద్రాచలం చెక్‌పోస్టు మీదుగా తరలిపోతున్న గంజాయి, అక్రమ గోవుల సరఫరా వంటి వాటిని నిర్మూలించడంలో జిల్లా ఎస్పీ, భద్రాచలం ఏఎస్పీ మరొకసారి దృష్టి కేంద్రీకరించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సింగరేణి ప్రాంతాల్లో 102 చెరువుల నిర్మాణం, పూడిక తొలగింపు

**నీటి బిందువు జల సింధువు కార్యక్రమంలో భాగంగా సింగరేణి భారీ సన్నాహాలు**

**ఇప్పటికే 20 శాతం చెరువుల నిర్మాణాలు పూర్తి**

**సమీక్ష సమావేశంలో సంస్థ ఛైర్మన్ ఎండీ శ్రీ ఎన్.బలరామ్**





**కొత్తగూడెం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ "నీటి బిందువు జల సింధువు" పేరుతో ఈ నెల ప్రారంభించిన మినీ చెరువుల నిర్మాణం వేగవంతంగా సాగుతోంది. మే 15 నాటికి సింగరేణి వ్యాప్తంగా మొత్తం 12 ఏరియాల్లో 62 కొత్త చెరువుల నిర్మాణం, 40 చెరువుల్లో పూడిక తొలగింపు పూర్తి చేయాలని ఛైర్మన్ ఎన్.బలరామ్ ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం సాయంత్రం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అన్ని ఏరియాల జీఎంలకు, సంబంధిత పర్యావరణ, సివిల్ శాఖల అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికి 20 శాతం పైగా పనులు పూర్తయ్యాయని, పనులను మరింత వేగిర పరుస్తూ మే 15 నాటికి మొత్తం చెరువుల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. రానున్న వర్షాకాలంలో సింగరేణి నిర్మించిన ఈ చెరువుల్లో నీరు పుష్కలంగా చేరే విధంగా తగు సివిల్ పనులు పూర్తి చేయాలన్నారు. రక్షణ చర్యలుగా మినీ చెరువుల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. సింగరేణి సమీప గ్రామాలలో భూగర్భ జలాలు పెంచడం కోసం తీసుకున్న ఈ బృహత్ కార్యక్రమాన్ని ప్రతి ఏరియా జీఎం ప్రత్యేక శ్రద్ధతో విజయవంతం చేయాలని సూచించారు. తొలుత 50 మినీ చెరువులు నిర్మించాలని భావించినప్పటికీ, గనుల ప్రాంతంలో ఉన్న అవకాశాలను పరిగణలోకి తీసుకొని వీటి సంఖ్యను 62 కు పెంచారు. అలాగే ఇప్పటికే ఉన్న 40 చెరువుల్లో నీటి సామర్థం పెంపుదలకు పూడిక తొలగింపు పనులు చేపట్టాలని నిర్ణయించారు. సింగరేణిలో గతంలో కేవలం అక్కడక్కడ చెరువుల పూడికను కొన్ని ఏరియాలో తీసిన దాఖలాలు ఉన్నాయి కానీ ఈ విధంగా పెద్ద ఎత్తున చెరువుల నిర్మాణాన్ని చేపట్టడం గతంలో ఎన్నడూ జరగలేదు.

ఈ చెరువుల నిర్మాణం సింగరేణి సమీప ప్రాంత భూగర్భ జలాల పెంపుదలకు ఎంతగానో ఉపయోగపడే అవకాశం ఉంది. ఏరియాల వారీగా సింగరేణి కొత్తగా చేపడుతున్న 62 మినీ చెరువుల వివరాలు. మందమర్రి లో 10 మినీ చెరువులు, కొత్తగూడెంలో 8, భూపాలపల్లిలో, రామగుండం1లో, రామగుండం2లో, ఇల్లందు, మణుగూరు, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఏరియాకు 5 మినీ చెరువుల చొప్పున, రామగుండం3 ఏరియాలో 4 మినీ చెరువులను సింగరేణి యాజమాన్యం నిర్మిస్తోంది.సోమవారం నాటి సమీక్ష సమావేశం ఛైర్మన ఎండీ ఎన్.బలరామ్ తో పాటు కొత్తగూడెం కార్పోరేట్ నుండి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ మరియు పా కొప్పుల వెంకటేశ్వర్లు, హైదరాబాద్ కార్యాలయం నుంచి సింగరేణి అటవీ శాఖ అడ్వైజర్ మోహన్ పరిగిన్, పర్యావరణ శాఖ జనరల్ మేనేజర్ సైదులు, ఏరియాల నుండి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, పర్యావరణ, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.